


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:365 శనివారం 28-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ఈ ఏడాది చివరికి 10 లక్షల ఇళ్లకు పైగా

# గృహ ప్రవేశాలు

- ఇళ్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి
- గత ప్రభుత్వంలో హౌసింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డవారిని శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 27 :(లక్ష్యం న్యూస్)**

ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే సుమారు 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేపట్టామని... మొత్తంగా ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ శాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు గృహ నిర్మాణం రంగంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక విధానాన్ని కూడా అస్తవ్యస్తం చేసి అవినీతికి పాల్పడ్డారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన వారిని చట్టపరంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో 2.20 లక్షల కుటుంబాలకు ఇంటి జాగాలు లేవు. వారందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఉచితంగా కేటాయిస్తాం. అందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నాం. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను రాయచోటి నుంచి ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాదిలోగా దాదాపు 3 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయిస్తాం. జూన్‌కు 2.26 లక్షలు, సెప్టెంబరులో 2.10 లక్షల ఇళ్లకు కూడా గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాయి. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే దీనిపై కార్యాచరణ చేపడతాం. 2029లోగా పేదలందరికీ ఇళ్లు కట్టించటంతో పాటు ఉచితంగా ఇంటి స్థలాలు కూడా ఇస్తాం" అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఏఐ సేవలు**

"అగ్రిటెక్‌తో పాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంట్రిబ్యూట్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది. రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌కు బడ్జెట్ కేటాయింపులు భారీగా చేశాం. రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69 వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025-26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకుని రూ.20 వేలు ఇస్తున్నాం. 47 లక్షల మంది రైతులకు 2 విడతల్లో రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. రూ.310 కోట్లు పంట నష్టం సొమ్మును చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లల్లోనూ పారదర్శకత పాటిస్తూ 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నాం. రూ.10,816 కోట్ల మేర రైతులకు నేరుగా చెల్లించాం. గత ప్రభుత్వం రైతులకు పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లు మేమే చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఏఐ ఆధారిత సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని సీఎం వెల్లడించారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు**

"ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి రూ.14,230 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 8,168 గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వస్తున్నాయి. దాన్ని 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక చేపట్టామని, ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులతో కలిపి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 విద్యుత్ అందిస్తూ ఏపీని ఆక్వా కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్లు పెరుగుదల కనిపించింది. రాష్ట్రంలో సగటు 7.31 మీటర్లు మేర భూగర్భ జలాలు ఉన్నాయి. భూ గర్భ జలాలు పెరగడంతో రూ.95 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది. 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణ కూడా జరిగింది. రూ.1,634 కోట్ల జీఎస్డీపీ వృద్ధి చెందింది. ఈ యజ్ఞంలో సాగునీటి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తాం. కౌలు రైతులను కూడా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## రైతులకు ఉచిత విద్యుత్ కోసం

# రూ.13,722 కోట్ల ఖర్చు చేస్తున్నాం



- **లక్ష పది వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశాం**
- **పామాయిల్ పంట విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అమరావతి:(లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించడం కోసం కూటమి ప్రభుత్వం రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అలానే రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష పది వేలు అగ్రికల్చర్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల పంపిణీ, పామాయిల్ తోటల్లో విద్యుత్ లైన్ల వలన జరిగే ప్రమాదాలపై సభ్యులు మద్దిపాటి వెంకట రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 177 ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ సీజన్ కావడంతో పంపిణీ కొంచెం ఆలస్యమయ్యిందన్నారు. మిగిలిన ట్రాన్స్ ఫార్మర్లను త్వరలోనే అందజేస్తామని తెలిపారు.పామాయిల్ తోటల్లో గెలలను కోసేప్పుడు కవర్డ్ ఫైబర్ ఇన్ ఫోర్స్ ప్లాస్టిక్ పోల్స్ ను వినియోగిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. పామాయిల్ పంట విస్తరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదే విధంగా పామాయిల్ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. పామాయిల్ కోతలు కోసేప్పుడు ఇనుప పోల్స్ వాడటంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

## గత ప్రభుత్వంలో ఏయూని

# వైసీపీ కార్యాలయంగా మార్చేశారు!

- **విజిలెన్స్ నివేదిక వచ్చాక మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై కఠినచర్యలు**
- **శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం: శాసనసభలో మంత్రి లోకేష్**

**అమరావతి:(లక్ష్యం న్యూస్)**



గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్ పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఆ నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది, ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 29వ ర్యాంక్ లో ఉండగా, 2023నాటికి 76వ ర్యాంక్ కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్ -10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా, 2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

## విజయనగరం జిల్లాలో నేడు ముఖ్యమంత్రి పర్యటన

- **చీపురుపల్లిలో HPV వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం**
- **అనంతరం రావివలసలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**
- **మధ్యాహ్నం ప్రజావేదిక సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**అమరావతి, ఫిబ్రవరి 27 (లక్ష్యం న్యూస్)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో నిర్వహించే హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 09.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.10 గంటలకు చీపురుపల్లి మండలంలోని రావివలస గ్రామానికి చేరుకుంటారు. 11.30 గంటలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చేరుకుంటారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడకుండా 14 ఏళ్లు దాటిన బాలికల కోసం నిర్వహిస్తున్న హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో వ్యాక్సినేషన్ వేయించుకోవడానికి వచ్చిన బాలికలతో సీఎం ముఖాముఖి నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ అందిస్తున్నారు. అనంతరం 12 గంటలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ప్రారంభిస్తారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో సీఎం రావివలసలో పాల్గొంటారు. తర్వాత ఏపీలో చేపట్టనున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తారు. 02.50 గంటలకు రావివలసలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పేదలకు పింఛన్ల పంపిణీ చేస్తారు. అనంతరం 03.15 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారు. జిల్లా పర్యటన అనంతరం రాత్రి 07.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## సీఎం పై వైసీపీ వారు పెట్టిన అసభ్యకరమైన పోస్టుపై

# డీజీకి ఫిర్యాదు



(లక్ష్యం న్యూస్)

2024 ఎన్నికల్లో ప్రజలు ఘోరంగా ఓడించి 11 సీట్లకే పరిమితం చేసినా, వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిలో మార్పు రాలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. అధికారం పోవడంతో జగన్ తీవ్రమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని, నిద్ర ఆహారాలు మాని ఏ రకంగానైనా చంద్రబాబు గారిని దించి మళ్ళీ సీఎం కుర్చీ ఎక్కాలని అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు గారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉంది. జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, ఆయన కుమారుడు భార్గవ రెడ్డి కలిసి ఈ 'క్రిమినల్ కాన్సిరసీ'కి తెరలేపారు. ఈ కుట్రలో భాగంగానే "ఎప్స్టీన్ ఫైల్స్" (Epstein Files) తరహాలో చంద్రబాబు గారి పేరును అప్రతిష్ట పాలు చేసేలా ఒక దారుణమైన పోస్టును సృష్టించారని ఆరోపించారు. దామురెడ్డి" అనే వ్యక్తి ద్వారా సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్ట్‌ను సర్క్యులేట్ చేస్తున్నారు. అందులో చంద్రబాబు గారి ఫోటోను పెట్టి, అది ఏదో FBI క్లాసిఫైడ్ (FBI Classified), కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట్ అన్నట్లుగా చిత్రీకరించడం అత్యంత దుర్మార్గమన్నారు. అసలు ఉనికిలో లేని ఒక తప్పుడు కేసు నంబర్‌ను సృష్టించి, చంద్రబాబు గారిని ఒక 'హై ప్రొఫైల్ అనుమానితుడి'గా చూపించే ప్రయత్నం చేశారు. ఇది కేవలం ఒక పోస్ట్ మాత్రమే కాదు, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఒక నాయకుడి ఔన్నత్యాన్ని తగ్గించాలని చూస్తున్న క్రిమినల్ కాన్సిరసీ. దాము రెడ్డి అనే వ్యక్తి ద్వారా అత్యంత జుగుప్సాకరమైన పోస్టులు పెట్టించి, సమాజంలో కులాలు, మతాలు, పార్టీల మధ్య వైషమ్యాలు రేకెత్తించాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, అలజడి సృష్టించడమే వీరి ఏకైక లక్ష్యం. పరస్త్రీలను గౌరవించడంలో చంద్రబాబు నాయుడు గారి సంస్కారం ఎలాంటిదో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయన మీద ఇటువంటి అశ్లీలమైన, అసభ్యకరమైన ఆరోపణలు చేయడం అంటే సూర్యుడి మీద ఉమ్మి వేయడమే. ఆ ఉమ్మి తిరిగి మీ ముఖం మీదనే పడుతుందని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. చంద్రబాబు గారిపై అశ్లీలమైన, అనైతికమైన పోస్టులు పెట్టడం నీతిమాలిన కుక్కలు చేసే పని కంటే హీనంగా ఉంది. అసలు ఇటువంటి దరిద్రపు పోస్టులను ప్రజలు నమ్ముతారని ఎలా అనుకుంటున్నారు? జగన్ గారూ.. ఇప్పటికైనా మీ పంథా మార్చుకోండి, ప్రజల ఆమోదం పొందడం నేర్చుకోండి. దీనిపై మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, వంశీలతో కలసి సీఐడీ డీజీకి ఫిర్యాదు చేశాం. మేము ఇచ్చిన పోస్ట్ కాపీలు చూసి సీఐడీ డీజీ గారు కూడా దిగ్భ్రాంతి చెందారు. వైకాపా వాళ్ళు ఇంత నీచంగా మాట్లాడతారా?" అని ఆయన ఆశ్చర్యపోయారు. అంబటి రాంబాబు వంటి వారు వాడే బూతు పురాణానికి కొనసాగింపే ఈ సోషల్ మీడియా దాడులు. ఈ నీచమైన పోస్టుల వెనుక జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కొడుకు సజ్జల భార్గవ రెడ్డిల హస్తం ఉంది. ఇది స్పష్టమైన 'క్రిమినల్ కాన్సిరసీ'. వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచి, రాష్ట్రంలో అలజడి సృష్టించి, తద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని వీరు ప్లాన్ చేశారు. దాము రెడ్డి అనే వ్యక్తికి, సజ్జల భార్గవ రెడ్డికి ఉన్న సంబంధాలు, వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలపై కూలంకషంగా దర్యాప్తు చేయాలని కోరాం. నిందితులు ఎంతటి వారైనా, ఎంత డబ్బున్న వారైనా సరే అరెస్ట్ చేసి చట్టబద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశాం.

## సీఎం చంద్రబాబు దూరదృష్టి నాయకత్వంలో

# వ్యవసాయ రంగానికి స్వర్ణయుగం

- రైతు గౌరవం కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం
- గణాంకాల్లో స్పష్టమైన వృద్ధి... మాటల్లో కాదు, ఫలితాల్లో పాలన
- రైతు ఆదాయం పెంపు...సంకల్పం నుంచి సాధన వరకు
- అనుబంధ రంగాల్లో విప్లవాత్మక పురోగతి
- పారదర్శక చెల్లింపులు...రైతు ఖాతాలో నేరుగా లబ్ధి
- వ్యవసాయ మౌలిక సదుపాయాలకు చారిత్రాత్మక పెట్టుబడులు
- వైసీపీ వైఫల్యాల నుంచి రైతును కాపాడిన బాధ్యతాయుత ప్రభుత్వం
- టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం...భవిష్యత్తుకు బలమైన పునాది
- శాసనసభలో వ్యవసాయం, అనుబంధ శాఖలపై



ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 27: (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ రంగం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని, ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దూరదృష్టి నాయకత్వం ఫలితమని



(లక్ష్యం న్యూస్)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరిగే తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహ కార్యక్రమానికి సీఎం చంద్రబాబును భట్టి విక్రమార్క ఆహ్వానించారు.

## సీఎం చంద్రబాబు దూరదృష్టి నాయకత్వంలో

# వ్యవసాయ రంగానికి స్వర్ణయుగం

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలన తరువాత రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం శాసనసభలో ఎమ్మెల్యేలు వ్యవసాయం, అనుబంధ శాఖలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం నిజమైన స్వర్ణయుగాన్ని పొందిందని, రైతులకు నేరుగా లాభాలు, ఆధునిక సాగు పద్ధతులు, పంటల మార్కెటింగ్ సౌకర్యాలు లాంటి సమగ్ర పథకాలు రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు సంకల్పం, దృఢమైన నాయకత్వం ఫలితంగా ప్రతి పంటలోనూ, ప్రతి రైతులోనూ గర్వం, నమ్మకాన్ని పెంపొందిస్తూ, వ్యవసాయ రంగాన్ని అత్యాధునిక శిఖరాలకు చేరుస్తోందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని, బీమా, రుణ సౌకర్యం, పరిశోధనాత్మక పద్ధతులు వంటి పథకాలను మరింత బలోపేతం చేసిందని, ప్రతి రైతు, వారి కుటుంబాలు దీని ద్వారా నేరుగా లాభాలు పొందుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

లిస్వర్ణాంధ్ర2047 : సమగ్ర అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రస్థానంలి

వికసిత భారత్2047 లక్ష్యాలకు అనుసంధానంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్ర ప్రగతి దిశగా తీసుకెళ్లి 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, ప్రజల తలసరి ఆదాయాన్ని 43 వేల డాలర్లకు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం "స్వర్ణాంధ్ర - 2047" ప్రణాళికను రూపొందించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధికి కేంద్రబిందువుగా భావించి కనీసం 15 శాతం వార్షిక వృద్ధి సాధించాలనే స్పష్టమైన లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. పది సూత్రాలలో వ్యవసాయ రంగానికి సంబంధించి "ఫార్మర్స్ అగ్రిటెక్" ముఖ్యమైన సూత్రంగా ఉందని అన్నారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థల వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా, వ్యవసాయాన్ని లాభదాయకంగా మరియు అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నాం. 2024-25 సంవత్సరంలో మన రాష్ట్రం వ్యవసాయ రంగంలో 11.64 శాతం వృద్ధిరేటుతో రూ.5,00,302 కోట్ల జి.వి.ఎ.ను (2024-25 ఖీ=జు ప్రస్తుత ధరలలో) సాధించడం జరిగింది. 2025-26 సంవత్సరానికి వ్యవసాయ రంగంలో 16 శాతం వృద్ధి రేటుతో రూ.6,02,728 కోట్ల జి.వి.ఎ సాధించాలని లక్ష్యం కాగా, 7.83 శాతం వృద్ధిరేటుతో రూ.5,39,454 కోట్ల జి.వి.ఎ.ను (2025-26 ఖీూజు ప్రస్తుత ధరలలో) సాధించడం జరిగింది.

లి2024-25&25-26లో ఉప రంగాల వారీగా సాధించిన వృద్ధి రేటులి

| | 2024-25 | 2025-26 |
|---|---|---|
| వ్యవసాయం - | 19.47% | 3.91% |
| ఉద్యానం - | 12.87% | 0.39% |
| పశు సంవర్ధకం - | 6.47% | 7.05% |
| మత్స్య శాఖ - | 14.98% | 19.07% |
| అటవీశాఖ - | 2.41% | 3.20% |
| మొత్తం - | 11.64% | 7.83% |

2025-26లో వృద్ధి రేటు లక్ష్యాన్ని సాధించడం కోసం "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని నవంబర్ 2025న సీఎం చంద్రబాబు ప్రారంభించడం జరిగింది. 1) నీటి భద్రత, (2) డిమాండ్ ఆధారిత పంటలు, (3) అగ్రిటెక్, (4) ఫుడ్ ప్రాసెసింగ్, (5) ప్రభుత్వం నుంచి మద్దతు అనే అంశాలకి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగింది. ఈ పంచసూత్రాల అమలులో భాగంగా, 2025 నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వహించబడినవి. తదనంతరం 2025 డిసెంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల స్థాయిలో పంటల ప్రణాళిక వర్క్‌షాప్‌లు నిర్వహించి, రాబోయే మూడు సీజన్లైన రబీ 202526, ఖరీఫ్ 2026 మరియు రబీ 202627 (=-ఖ-=) కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడం జరిగింది.

లిఉచిత వ్యవసాయ విద్యుత్ పథకంలి

రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు రోజుకు 9 గంటలపాటు నిరంతర పగటి ఉచిత విద్యుత్ సరఫరా అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (31 డిసెంబర్ 2025 నాటికి) ఈ పథకానికి 13,241.17 కోట్ల రూపాయల సబ్సిడీ వ్యయం జరిగింది. ఈ పథకం కింద గ్రామీణ ఉద్యాన నర్సరీలు, చెరకు రైతులకు కూడా ఉచిత విద్యుత్ అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 68,988 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. 202627 సంవత్సరానికి విద్యుత్ సబ్సిడీ అవసరాలకు మొత్తం 13,722 కోట్ల రూపాయలు కేటాయించాము.

లిపంటల సాగు, డిజిటలైజేషన్, మరియు రైతు సౌకర్యాలులి

ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 31.21లక్షల హెక్టార్లు కాగా, 2025 ఖరీఫ్ లో33.03లక్షలఎకరాలలో పంట సాగు చేయబడినది. (106 %) రబీ సాధారణ విస్తీర్ణం 20.69లక్షల హెక్టార్లు కాగా, 2025 ఖరీఫ్ లో22.80లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడినది. (110 %) భారతదేశం యొక్క వ్యవసాయం వృద్ధి రేటు 0.39% కాగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన, వ్యవసాయ వృద్ధి రేటు 7.83శాతంగా నమోదయింది. దేశ వ్యవసాయరంగ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 10%. వ్యవసాయంలో డిజిటలైజేషన్ వినియోగం ఈ-పంట నమోదును సమర్ధవంతంగా వినియోగిస్తూ వ్యవసాయంలో అన్ని పథకాలను అనుసంధానం చేసాము. అంధ్ర ప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ అమలులో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది, దీనిద్వారా భూయజమానులకే కాకుండా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఒక గుర్తింపు సంఖ్యను ఇవ్వటం జరుగుతుంది, తద్వారా ప్రతి రైతు తన భూవిస్తీర్ణము మరియు పండించే పంటలు నమోదు చేయబడతాయి. ఇప్పటివరకు 48.15 లక్షల రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యలు ఇచ్చాం. ఖరీఫ్ 2025లో గరిష్టంగా 118 లక్షల ఎకరాలు, 198 లక్షల భూభాగాలలో పంట బుకింగ్ నిర్వహించబడగా, సుమారు 53 లక్షల మంది రైతులు నమోదు కాబడ్డారు. ఈ ఏడాది ఫ్రిబ్రవరి 23 తేదీ నాటికి వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ , సామాజిక అటవీ భూమలలో వివిధ పంటల క్రింద మొత్తం 67.50 లక్షల ఎకరాలు బుక్ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ చీడపీడల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా అన్ని పంటలలో, చీడపీడల డిజిటల్ డేటాను సేకరించి సరైన సమయంలో సరైన సూచనలు ఇవ్వటం ద్వారా పంట నష్టాన్ని తగ్గిస్తున్నాము. డీప్ టెక్ టెక్నాలజీ,ూ× టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్ మొదలగు టెక్నాలజీలను సమర్ధవంతంగా వాడుకొని, రియల్ టైంలో ఖచ్చితమైన వ్యవసాయ సమాచారాన్ని రైతులకు ూమీ ద్వారా నేరుగా అందిస్తున్నాము. దిగుబడుల అంచనా, పంటల భీమా క్లైములకు కూడా ఈ టెక్నాలజీని అనుసంధానిస్తున్నాము. వరి పంట దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయడానికి ఉపగ్రహ సాంకేతిక సాయంతో ూజు టెక్ విధానాన్ని రాష్ట్రం లోని 10 జిల్లాలలో అమలు చేస్తున్నాము. రైతు యాప్ ద్వారా అన్ని ముఖ్యమైన వ్యవసాయ సంబంధిత సమాచారం , సేవలను ఒక వేదికలో నేరుగా మొబైల్ ఫోన్లలో అందిస్తుంది. వాతావరణ సమాచారం, పంట సలహాలు, చీడపీడల హెచ్చరికలు, నేల ఆరోగ్య స్థితి, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ ధరలు, వ్యవసాయ భూమల వివరాలు వంటి సేవలు పంట కాలం మొత్తం రైతులకు సహాయ పడతాయి. ఇప్పటివరకు 4.80 లక్షల మంది రైతులు ఈ యాప్ లో నమోదు చేసుకొని, సేవలు వినియోగిస్తున్నారు.

లిరైతుల సంక్షేమానికి మళ్లీ ప్రాధాన్యం: ూఎజలు, మట్టి ల్యాబ్‌లు, సూక్ష్మపోషకాల పంపిణీలి

తెదేపా హయాంలో 2015-16 నుండి 2018-19 వరకు రైతులకు 134 లక్షల సాయిల్ హెల్త్ కార్డులు (ూఎజం) పంపిణీ చేయబడ్డాయి.ూజు హయాంలో 2019-20 నుండి 2023-24 వరకు కేవలం 4.98 లక్షల సాయిల్ హెల్త్ కార్డులు (ూఎజం) మాత్రమే పంపిణీ చేయబడ్డాయి. రైతులకు ఇంతటి ముఖ్యమైన కార్యక్రమాన్నిగత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించింది. మరలా కూటమి ప్రభుత్వంలో భూసార పరిక్షలకు అధిక ప్రాధాన్యతనిస్తూ 2024-25 లో రూ.13.5 కోట్ల సబ్సిడీ మొత్తంతో 4.50 లక్షల సాయిల్ హెల్త్ కార్డులు(ూ ఎ జ లు) రూపొందించబడ్డాయి. 2025-26లో, 6 లక్షల ూఎజలు రూపొందించబడ్డాయి. అలాగే ూఎజ డేటా ఆధారంగా లోపాలను సరిదిద్దడానికి జింక్ సల్ఫేట్ , బోరాన్ వంటి సూక్ష్మపోషకాలను (వీఐఎతీశీఅబ్‌తీఅవత్‌ం) 1250 మీల మేర 100% సబ్సిడీపై పంపిణీ చేశారు, దీనికి సబ్సిడీ మొత్తం రూ.37 కోట్లు సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ స్కీమ్ (నేల ఆరోగ్య మరియు సంతానోత్పత్తి పథకం) కింద ఖర్చు చేయబడింది. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా 19.97 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించాం. పంట నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు 310 కోట్ల రూపాయలు పెట్టుబడి రాయితీ చెల్లించాము. ల్యాబ్లు పని చేయకపోవడం ప్రతి గ్రామంలో మట్టినమూనాల విశ్లేషణ కొరకు జిల్లా మరియు మండల స్థాయిలో 1,404 మట్టి పరీక్ష కేంద్రాలు (ూూ) ఏర్పాటు చేయగా, వైసీపీ హయాంలో సరిపడా నిధుల కేటాయింపు లేకపోవడం, ల్యాబ్‌లలో సిబ్బంది కొరత, సరైన పరికరాలను అందుబాటులో ఉంచకపోవటం వలన, ప్రస్తుతం కేవలం 29 మట్టి పరీక్ష కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన 1,375 ల్యాబ్లు మూడు సంవత్సరాల (2020-21 నుండి 2022-23) పాటు పనిచేయలేదు. మట్టి నమూనాల విశ్లేషణ సక్రమంగా జరగకపోవటం వలన రైతులు సమగ్ర, శాస్త్రీయ పద్ధతుల్లో పంటల కోసం కావాల్సిన సూచనలను పొందలేకపోయారు. దీంతో ఉత్పత్తి తగ్గిపోయింది. వీటిని ప్రస్తుతం మరలా ఉపయోగంలోకి తీసుకువస్తున్నాము. ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ల నిర్వహణకు 2026-27లో 4.66 కోట్ల రూపాయలు కేటాయించాము. సూక్ష్మ పోషకాల సరఫరా తెదేపా హయాంలో 100 శాతం సబ్సిడీతో 2014 నుండి 2018 మధ్యకాలంలో 25.75 లక్షల మంది రైతులకు రూ.280.79 కోట్లు ఖర్చుచేసి 3 లక్షల మెట్రిక్ టన్నుల జింక్, బొరాక్స్, జిప్సం మొదలగు సూక్ష్మపోషకాలను పంపిణీ చేయబడ్డాయి. దీనివలన రాష్ట్రంలోని పంట భూములు న్యూట్రియంట్ సమతౌల్యం ఏర్పడి పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరగటం ద్వారా రైతుల ఆదాయాలు పెరిగాయి. అదే వైసీపీ హయాంలో 2019-2024 మధ్య కాలంలో కేవలం ఒక్క 2019-20 సంవత్సరంలో మాత్రమే రూ.31.35 కోట్లు సబ్సిడీ వ్యయంతో 31,859 టన్నుల సూక్ష్మపోషకాలు 1.47 లక్షల మంది రైతులకు మాత్రమే, అదికూడా రాయితీని 100% నుండి 70% కి తగ్గించి పంపిణీ చేయబడ్డాయి. మరలా కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 2025-26 రబీ సీజన్ కోసం సబ్సిడీపై సూక్ష్మపోషకాల సరఫరాకు 16.17 కోట్ల రూపాయలు ఖర్చు చేయుట జరుగగా, 1,250 మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలను ఉచితంగా సరఫరా చేశాం. 2026-27 సంవత్సరానికి 17.65 కోట్ల రూపాయిలు బడ్జెట్ లో కేటాయించడమైందని తెలిపారు.

లిపారదర్శకంగా యూరియా పంపిణీఖరీఫ్ 2025 కొరకు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరానికి గాను రాష్ట్రంలో 8.70 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచగా, 7.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగి, లక్ష మెట్రిక్ టన్నుల నిల్వతో ఖరీఫ్ ను విజయవంతంగా ముగించడమైనది. రబీ 2025-26 పంటకాల అవసరాలకు అనుగుణంగా 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం ద్వారా కేటాయింపులు పొంది, సీఎం చంద్రబాబు కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖతో నిరంతర చర్చలు జరుపుతూ, రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాలు సమయానుగుణంగ జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు 10.20 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రంలో అందుబాటులో ఉంచి, ఫిబ్రవరి మాసాంతానికే రాష్ట్రంలోని రైతుల యూరియా అవసరాలను పూర్తిగా తీర్చడమైనది. కేటాయించిన యూరియాను జిల్లాల వారీగా, గత మూడు సంవత్సరాల వినియోగ సరళిని ఆధారంగా తీసుకొని ప్రణాళికాబద్ధంగా సరఫరా చేయడమైంది. ప్రతి పది రోజులకొకసారి పంటల పురోగతిని సమీక్షిస్తూ, రాబోయే 21 రోజులకు సరిపడా యూరియాను జిల్లాలలో ముందస్తుగా అందుబాటులో ఉంచడం ద్వారా రబీ పంటకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా నిర్వహించగలిగాము.

## సీఎం పై వైసీపీ వారు పెట్టిన అసభ్యకరమైన పోస్టుపై

# డీజీకి ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి )

దీనిపై డిజీ సానుకూలంగా స్పందించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఇప్పటికైనా ఇటువంటి దరిద్రపు ఆలోచనలు మానుకో జగన్. నీ నీచ బుద్ధి, మీ టీమ్ దుర్మార్గపు ఆలోచనలు ప్రజలందరికీ అర్థమైపోయాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది, త్వరలోనే మీ కుట్రలన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని వర్ల రామయ్య హెచ్చరించారు.అనంతరం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల చేత ఛీత్కరించబడిన వైఎస్సార్సీపీ, తన రాజకీయ మనుగడ కోసం అత్యంత నీచమైన, వికృత చేష్టలకు పాల్పడుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎటువంటి సిద్ధాంతాలు లేని ఆ పార్టీ, కేవలం ప్రజల మధ్య విద్వేషాలు రగిలించి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వైఎస్సార్సీపీ 'సైకో సైన్యం' సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు సృష్టిస్తోంది. అంతర్జాతీయంగా జరిగిన ఏదో అంశాన్ని (ఎప్స్టీన్ కేసు వంటివి) మార్ఫింగ్ చేసి, ముఖ్యమంత్రి గారికి ఆపాదించడం జగన్ మోహన్ రెడ్డి గారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకుపోతుంటే వాటిని చర్చకు రాకుండా చేసేందుకే ఇటువంటి 'చౌకబారు' విమర్శలు, బూతుల సంస్కృతిని వైఎస్సార్సీపీ ప్రోత్సహిస్తోంది. సజ్జల రామకృష్ణ రెడ్డి కుమారుడు భార్గవ రెడ్డి నేతృత్వంలో సోషల్ మీడియా వింగ్ ద్వారా విష ప్రచారం సాగుతోంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వేధించిన వీరు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా తమ పద్ధతి మార్చుకోకపోవడం విచారకరం. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న పార్టీగా మేము పోలీసు వ్యవస్థను ఆశ్రయించాం. ఈ కుట్రల వెనుక ఉన్న వారిని, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వర్ల రామయ్య గారి నాయకత్వంలో సీఐడీ డీజీకి ఫిర్యాదు చేశాం. జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న ఇటువంటి కుట్రలను, అవాస్తవాలను రాష్ట్ర




ప్రజలు గమనించాలని, మీడియా కూడా ఇటువంటి తప్పుడు ప్రచారాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, బందారు వంశీకృష్ణ పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత విద్యుత్ కోసం

# రూ.13,722 కోట్ల ఖర్చు చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి )

ఇనుప పోల్స్ వాడకుండా, రూ.5000 విలువైన కవర్డ్ ఫైబర్ ప్లాస్టిక్ పోల్స్ ను రైతు కూలీలతో వాడించి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలా ప్రమాదాలు తగ్గుతాయని ఆయన చెప్పారు. ఇనుప పోల్స్ తో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా పామాయిల్ కోతలు కోయడం వల్లే విద్యుత్ ప్రమాదాలు జరిగి కూలీలు చనిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పామాయిల్ రైతులకు సంబంధించి ఎమ్మెల్యేలు కూడా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ ప్రక్రియ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులను బట్టి చర్యలు చేపడతామన్నారు. కొన్ని ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు వెళ్తున్నాయని, వాటిపైనా దృష్టి సారిస్తున్నమన్నారు. అదే విధంగా కొంతమంది పవర్ లైన్ల కింద ఇళ్లు కట్టుకుంటున్నారని వాటి వల్ల కూడా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలిపారు. పామాయిల్ తోటల్లో పవర్ లైన్ల కింద ఖాళీ వదిలి పంటలు వేసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఆ ప్రాంతాల్లో పది మీటర్లు పెరిగిన పామాయిల్ చెట్ల నుంచి పంట కోసేటప్పుడు ఇనుప పోల్స్ విద్యుత్ లైన్లకు తగిలి ప్రమాదాలు జరిగి కూలీలు చనిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వల్ల ఎదురయ్యే ప్రమాదాల నివారణకు కూడా తగు చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు.

# మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్-కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

## న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్

మాచర్ల లక్ష్యం ప్రతినిధి:

స్థానిక కోర్టు ఆవరణలో మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్ తెలిపారు. కోర్టు ఆవరణలో ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తక్షణ పరిష్కారం కోరే కక్షిదారులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారమని వివరించారు. కక్షిదారుల రాజీ పడే ఆలోచనకు మద్దతు పలికి సత్వర న్యాయం అందించటమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. రాజీకి ఆమోదయోగ్యమైన బ్యాంక్ రుణాలు, ప్రో నోటు, ఫామిలీ వివదాలు తదితర కేసుల్లోని కక్షిదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోని తమ విలువైన సమయం, నగదుతో పాటు తక్షణ న్యాయం పొందాలని సూచించారు. సమావేశంలో పిపి విజయ్‌కుమార్, ప్రభుత్వ న్యాయవాది గంగుల శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ వై రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# రూ 18.18కోట్లు ఆదాయం-రూ3.14కోట్లు మిగులుతో

# మున్సిపల్ బడ్జెట్

# అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలకు రూ 5.23కోట్లు




మాచర్ల లక్ష్యం ప్రతినిధి:

రూ18.18కోట్ల వసూళ్ళు, రూ3.14కోట్ల మిగులుతో వచ్చే ఆర్థిక సంవత్సర అంచానా బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ఉదయం చైర్‌పర్సన్ మదార్‌సాహెబ్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో వివిధ గ్రాంట్స్ రూపంలో రూ 34.94 కోట్ల రూపాయలు రావచ్చని అంచానా చూపారు. రూ15.03 కోట్ల మేరకు ఖర్చులను బడ్జెట్‌లో పొందుపర్చినారు. ప్రస్తుత సంవత్సరానికి సవరించిన బ్యాంక్, నగదు నిల్వలు రూ 13.65కోట్లు కాగా, రానున్న ఆర్థిక సంవత్సరానికి ఈ నిల్వ రూ 4.59 కోట్లు ఉండవచ్చునని అంచానా రూపొందించారు. అవుటౌ సోర్సింగ్ జీతాలకు రూ 5.23కోట్ల నిధులు కేటయించారు. బిల్డింగ్ అప్లికేషన్ రుసుం రూ 85లక్షలు, బిపిఎస్ ద్వారా దరఖాస్తు రుసుం రూ 1కోటి రావచ్చునని అంచానా వేశారు. ఆస్థి పన్ను ద్వారా రూ 3.79కోట్లు, నీటి పన్ను ద్వారా రూ 1.51కోట్లు, మ్యూటేషన్ ఫీజు ద్వారా రూ 25 లక్షలు, షాపింగ్ కాంప్లెక్స్ తదితర ద్వారా రూ 12.58కోట్లు ఆదాయం రావచ్చునని వివరించారు. మంచినీటిని సరఫరా చేసే నీటి ట్యాంకర్లకు రూ 50లక్షలు కేటయించారు.నీటి సరఫరా మెటిరియల్‌కు రూ 10 లక్షలు, లైటింగ్ మెటిరియల్‌కు రూ 20లక్షలు, మురుగుకాలవల మరమ్మతులకు రూ 15లక్షలు, కల్వర్టుల మరమ్మతులు నిర్వహణకు రూ 10లక్షలు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల మరమ్మతుల నిర్వహణకు రూ 10 లక్షలు, కార్యాలయ భవనాల మరమ్మతులకు రూ 10లక్షలు,పార్కుల మరమ్మతుల రూ 15లక్షలు కేటయించారు. సమావేశంలో కమీషనర్ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మనమిత్రను మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతాం

**- ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి త్వరలో 2.0 ప్రారంభిస్తాం**

**- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

**అమరావతి:(లక్ష్యం న్యూస్)**

ప్రస్తుతం రాష్ట్రంలో మనమిత్ర ద్వారా 943 సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 1.48కోట్ల సేవలు అందించాం. వాట్సాప్ సర్వీసులపై వినియోగదారుల నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటున్నాం. ఏఐ ఇంటిగ్రేషన్ చేసి ఈ యాప్ ను మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ సేవలపై శాసనసభలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ... వాట్సాప్ సేవలవల్ల సమయం ఆదా అవుతోంది. ఎటువంటి ఫీజు లేకుండా సేవలందించడం హర్షణీయం. అయితే యాప్ బాగా స్లోగా ఉండటం వల్ల అందరూ ఉపయోగించుకోలేక పోతున్నారు. ఇతర యాప్ ల మాదిరి ఒకసారి వివరాలు నమోదుచేశాక మళ్లీ చేసే అవసరం లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కూడా ఉపయోగించుకునేలా మరింత యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దాలని కోరారు. మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... మనమిత్ర ప్లాట్ ఫాంపై మేం ఎలాంటి డేటా స్టోర్ చేయడం లేదు. వాట్సాప్ అనేది ఒక హైవే. డేటా డిపార్ట్ మెంట్ వద్ద ఉంటుంది. దీనివల్ల ప్రతిసారి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వివిధ విభాగాల్లో ప్రాసెస్ ను డిజిటలైజ్ మాత్రమే చేయడం జరిగింది. ఇప్పుడు ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు అన్ని సేవలు సెల్ ఫోన్ లో ఒక్క బటన్ నొక్కడం ద్వారా ఇంటి ముంగిటకు వస్తున్నాయి. అదే బటన్ ద్వారా ప్రజలకు అవసరమైన పౌరసేవలు, సర్టిఫికెట్లు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన నాకు యువగళం పాదయాత్ర సమయంలో వచ్చింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సింగిల్ ఫోన్ నెంబర్ ద్వారా పెద్దఎత్తున



వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఇంకా స్పీడ్ పెంచాలి, వెనువెంటనే రిసీట్ రావాలి, క్యూ ఆర్ కోడ్ సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. సభ్యులు మినమిత్ర యాప్ కు సంబంధించి ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. 90రోజుల యాక్షన్ ప్లాన్ తీసుకొని మనమిత్ర 2.0 ప్రారంభిస్తాం. దీనిపై డోర్ టు డోర్ టు క్యాంపెయిన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ చెప్పారు

# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్(మెన్)టోర్నమెంట్ కి యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థి ఎంపిక.



**మైలవరం, ఫిబ్రవరి :27 (లక్ష్యం ప్రతినిధి )**

స్థానిక లకి రెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కొరిని సందీప్, సి.ఎస్.ఈ విద్యార్థి, వచ్చేనెల 2 వ తేదీ నుండి - 6 వ తేదీ వరకు భారతిదాసన్ యూనివర్సిటీ లో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ (మెన్) టోర్నమెంట్ లో పాల్గొనటానికి జె.యన్.టి.యునివర్సిటీ ,కాకినాడ తరపున ఎంపిక ఐనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు తెలియచేసారు.ఈ సందర్భంగా విద్యార్థిని ,ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాదిపతి డా.రాజ్ కుమార్ గారిని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# 'రేపట్నుంచి' ఎండలు..




'మాములుగా' 'ఉండవు'.
ఉక్కపోతలు, ఎండలు రేపట్నుంచి మొదలవుతాయని వాతావరణ కేంద్రం వివరించింది.
ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21గా నమోదవుతున్నాయి.
మార్చి 1 నుంచి ఎండలు మండిపోతాయని జనాలు అప్రమత్తంగా ఉండాలని 'వాతావరణ' కేంద్రం హెచ్చరించింది.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీవో



**కృష్ణా మచిలీపట్నం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బందరు నూతన ఆర్టీవో కె.సాంబశివరావు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బందరు ఆర్టీవో గా సాంబశివరావు ను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

## పాతమాజేరులో చురుకుగా జనసేన సభ్యత్వ నమోదు

## జనసేనలో చేరిన వైసీపీ వార్డు సభ్యురాలి భర్త



చల్లపల్లి మండలం పాతమాజేరులో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతోంది. శుక్రవారం ఈ శిబిరాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి, సభ్యత్వ నమోదు చేపట్టిన పార్టీ సాధకులను అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ సమక్షంలో వైసీపీ నుంచి 11వ వార్డ్ సభ్యురాలి భర్త తిరుమలశెట్టి గంటేశ్వరరావు జనసేన పార్టీలో చేరి, పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. శిబిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చోడగం విమల్ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, బొందలపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై వైభవంగా నూతన ఆర్జిత సేవ శ్రీ ఖడ్గమాల పూజ









**అన్నవరం లక్ష్యం ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శుక్రవారం నాడు వనదుర్గ ఆలయం నందు ఖడ్గమాల పూజను వైభవంగా నిర్వహిస్తున్నారు అలాగే ఈ శుక్రవారం కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ ఖడ్గమాల స్తోత్రాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ ఖడ్గమాల పూజకు దేవస్థానం వారు ఒక యంత్రం ఆ యంత్రంపై అమ్మవారి ప్రతిమ ఇచ్చి వైదికులు ఖడ్గమాల స్తోత్రాన్ని చదువుతుంటే భక్తులతో కుంకుమ పూజ నిర్వహిస్తారు . అనంతరం శ్రీ అమ్మవారి పులిహోర ప్రసాదాన్ని భక్తులకు అందజేస్తారు అలాగే పేద పండితులతో వేద ఆశీర్వచనము కావించి స్వామి వారి కండువా రవికల వస్త్రమును ఈ పూజలో పాల్గొన్న భక్తులకు అందజేస్తారు. ఈరోజు శుక్రవారం కావడంవల్ల అందునా ఈ పూజ ప్రారంభించి రెండవ వారం అవడంతో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజలు నిర్వహించుకుని శ్రీ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపాకు కటాక్షాలకు పాత్రులు అయ్యారు.

# నాయకత్వ లక్షణాలు అవశ్యం - కలెక్టర్






**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్:**

నాయకత్వ లక్షణాలను అధికారులు అలవర్చుకుని మంచి నాయకుడుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు.

దివ్యాంగులు, ఎస్టీల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించుకున్నారు. తక్షణమే ఆయన వాటికి పరిష్కార మార్గం చూపారు. తదుపరి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ వార్షిక ప్రణాళిక-వృద్ధుల హక్కులు చట్టం పై అవగాహన కల్పిస్తూ రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు.

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేతిపంపులు, బోర్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికతో ముందస్తుగా నీటి వనరులను సమకూర్చుకోవాలన్నారు. జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. టీం వర్క్ తో మంచి ఫలితాలు, ప్రయోజనాలను ఇస్తుందన్నారు. ఇదే మాదిరిగా మండల స్థాయిలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. మండల స్థాయి అధికారులను ఒకే చోట చేర్చి వర్క్ షాప్ నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని మండలాలలోని అధికారులకు వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బాపట్ల సేవా సేతు కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. మంచి ఆలోచనలు, ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో బాపట్ల సేవా సేతు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నూతనంగా ప్రవేశపెట్టారని ప్రశంసించారు. ఆయన హృదయంలో మెదిలిన ఆలోచనలు కార్యరూపం దాల్చడంతో ఎంతోమందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, విభిన్న ప్రతిభావంతులు వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు సువార్త, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ లో యల్.బి.ఆర్ .సి .ఈ ఎన్ .ఎస్.ఎస్ విద్యార్థుల ప్రతిభ





**మైలవర్,ఫిబ్రవరి: 27( లక్ష్యం ప్రతినిధి )**

బీహార్ రాష్ట్రం, భాగల్పూర్ లోని మార్వారి కళాశాలలో, తిల్కా మాంఝీ భాగల్పూర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (NIC) ఒక వారం రోజుల పాటు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్లో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యత, సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పొందారు. ఈ క్యాంప్కు మన ఎన్టీఆర్ జిల్లా లోని లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ నుంచి ఆంధ్రప్రదేశ్ కాంటింజెంట్ లీడర్గా డా.బి.ఎస్.హరి ప్రసాద్ హాజరుకాగా, విద్యార్థులు పీ. సౌజన్య, పి.లలిత, వి. రవెంత్ మరియు సి.హెచ్. చరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథి ఉపన్యాసాలు, అవగాహన సెషన్లు మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వారు నిర్వహించిన రంగోలి పోటీలో ఆంధ్రప్రదేశ్ టీమ్ మొదటి బహుమతి సాధించి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. అలాగే కల్చరల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్లో పంజాబ్ టీమ్తో సంస్కృతుల పరస్పర మార్పిడి పోటీలతో జాతీయసమైక్యతను నిరూపించుకున్నారు .ఈ సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులను, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ గారిని కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు వైస్ ప్రిన్సిపాల్బి.రమేష్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## అమ్మకందారులు కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం వ్యాపార అభివృద్ధికి ఊతం జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం: ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

జిల్లాలో త్వరలో నిర్వహించనున్న అమ్మకందారులు కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం వ్యాపార అభివృద్ధికి ఊతం అందిస్తుందని, కార్యక్రమంలో పాల్గొని వ్యాపార మెళకువలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వయం సహాయక సంఘాల వ్యాపారస్థులకు సూచించారు.

శుక్రవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల వ్యాపారస్థులకు నిర్వహించిన వ్యాపార మెళకువలు అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ అభివృద్ధిలో విద్య, పరిశ్రమల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ ఆ దిశగా స్వయం సహాయక సంఘాల వ్యాపారాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఒక వేదిక ఏర్పాటు చేశామని తెలిపారు. దీనికోసం వచ్చే నెల మార్చి 10వ తేదీన పెనమలూరు మండలం కానూరులోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో అమ్మకందారులు కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని మార్కెటింగ్ సౌకర్యం, రుణ సౌకర్యం, ఉత్పత్తుల కొనుగోలులో వినియోగదారుల ప్రాధాన్యతలు, వివిధ రకాల ఉత్పత్తుల తయారీ తదితర అంశాలలో వ్యాపార మెళకువలు పొంది తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

వ్యాపారంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు తలెత్తినా గట్టి సంకల్పంతో ముందుకెళ్తే విజయం సాధించవచ్చని, అలాంటి అవరోధాలను ఎలా అధిగమించాలో, లైసెన్స్ పొందడం, తమ వ్యాపారానికి సంబంధించిన ఉత్పత్తులను నాణ్యతగా, ఆకర్షణీయంగా మలిచి వినియోగదారులను ఆకట్టుకునే వ్యాపార వ్యూహాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో సలహాలు, సూచనలు అందించడానికి వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం ప్రయోగాత్మకంగా చేపట్టామని, వ్యాపారస్తులందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, డి ఆర్ డి ఎ పి డి హరిహర నాథ్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డిఐసి జిఎం ఆర్ వెంకట్రావు, జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, పశుసంవర్ధక, ఉద్యాన, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు చిన్న నరసింహులు, జె జ్యోతి, షేక్ షాహిద్ బాబు, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం సీసీ రోడ్ల లక్ష్యం సాధించిన కే.కొత్తపాలెం

**- కే.కొత్తపాలెంలో ఎమ్మెల్యే కృషితో రూ.1.24 కోట్లతో 15సీసీ రోడ్ల నిర్మాణం**

**- మిగిలిన ఒక్క రోడ్డు సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**మోపిదేవి:ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని కే.కొత్తపాలెం గ్రామ పంచాయతీ నూరు శాతం సీసీ రోడ్ల లక్ష్యం సాధించింది. 2004లో కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలోని నదీ గర్భ గ్రామాలన్నిటికీ నూరు శాతం సీసీ రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కే.కొత్తపాలెం గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.కోటీ 24,10,000లతో 1,930 మీటర్ల మేరకు 15సీసీ రోడ్లు మంజూరు చేశారు. రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ మేరకు నిధులు సాధించారు. తద్వారా ఇప్పటికే కరకట్ట కింద నది వైపు ఉన్న గ్రామంలో 12 సీసీ రోడ్లు, నది వెలుపల ఉన్న గ్రామంలో రెండు సీసీ రోడ్లు నిర్మించారు. గౌడపాలెంలో మిగిలిన 15వ సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి శుక్రవారం ప్రారంభించారు. రూ.10.65 లక్షలు అంచనాతో 165 మీటర్లు పొడవునా ఈ అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టారు.

కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, నాగాయతిప్ప సొసైటీ చైర్మన్ బల్లా సీతారామ ప్రసాద్, టీడీపీ నాయకులు డోకిపర్తి బాల కోటేశ్వరరావు, పడమట వెంకటేశ్వరరావు, చందన అనిల్, దుట్టా శేషు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఫణికుమార్ తదితరులు ఉన్నారు. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు నిర్మాణ పనులు పర్యవేక్షించారు.

# కే కొత్తపాలెంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం











నాగాయితిప్ప జూఖఎం చైర్ పర్సన్ బల్లా సీతారామ ప్రసాద్, టిడిపి నాయకులు, డోకిపర్తి బాల కోటేశ్వరరావు, పడమట వెంకటేశ్వరరావు, చందన అనిల్, దుట్టా శేషు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫణికుమార్ తదితరులు ఉన్నారు

**మోపిదేవి ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

మోపిదేవి మండలంలోని కె కొత్తపాలెం గౌడ పాలెం లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొక్కిలి గడ్డ మాధవి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చందన రంగారావు లు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.

కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని గౌడ పాలెం లో 165 మీటర్లు పొడవున, రూ 10.65 లక్షలు అంచనాతో రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.2024-2025 సంవత్సరంలో సంభవించిన కృష్ణానది వరదల కారణంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ద ప్రసాద్ కరకట్ట దిగువున నూరు శాతం సిమెంట్ రోడ్లు నిర్మించాలన్న సంకల్పంతో పల్లె పండుగ లో భాగంగా సిమెంట్ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగింది. రహదారి నిర్మాణం లో గత కొంతకాలంగా అవాంతరాలు ఏర్పడటంతో తాత్కాలికంగా ఆలస్యం కావడం జరిగింది. ప్రస్తుతం ఏర్పడిన అవాంతరాలను అధిగమించి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలియజేశారు.

# జనసేన 'ఉద్యమి' సభ్యత్వం ఒక బాధ్యత, ఒక నిబద్ధత, ఒక సంకల్పం











**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**జనసేన సభ్యత్వ నమోదు శిబిరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సభ్యత్వ నమోదు శిబిరాలకు విశేష స్పందన**

**అవనిగడ్డ: ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వం కేవలం ఒక రాజకీయ పార్టీ మెంబర్షిప్ కాదని, ఇది ఒక బాధ్యత, ఒక నిబద్ధత, ఒక సంకల్పం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కార్ల స్టాండ్, చింతచెట్టు సెంటర్లలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసి పత్రాలను ఆయనకు అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం మంచిగా మారాలి, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలి, రేపటి తరానికి విలువలతో కూడిన భవిష్యత్తు ఉండాలనే ఆలోచనతో యువత జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి, నిస్వార్థ సేవా భావం, సామాన్య ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు ప్రతి ఒక్కరికీ ఎంతో ప్రేరణనిస్తాయన్నారు. రాజకీయాలు అంటే కేవలం పదవులు కాదని, ప్రజల కోసం నిలబడటం, సమస్యలపై స్వరం వినిపించడం, అన్యాయం జరిగితే ప్రశ్నించడం అనే నమ్మకం తనకుందన్నారు. ఆ నమ్మకానికి ఈ 'ఉద్యమి' సభ్యత్వం ఒక మొదటి అడుగు అని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మనమే





మారాలని, మంచి నాయకత్వం రావాలంటే మంచి ఆలోచనలతో ముందుకు వచ్చే యువత అవసరమన్నారు. అందుకే సమాజం బాగుపడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ, మార్పు కోసం ఎదురు చూస్తున్న ప్రతి యువకుడు, యువతి కూడా 'ఉద్యమి' సభ్యత్వం తీసుకుని ఈ మార్పు ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా ముందడుగు వేస్తేనే నవ సమాజం సాధ్యమవుతుంది అన్నారు. మన శక్తి, మన ఐక్యతే మన బలమని, కలిసికట్టుగా నడిచి, బాధ్యతగా పనిచేసి, భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని పార్టీ సాధకులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల బాలాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్, జిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి పవన్, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి చిన్నా, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానాల డైరెక్టర్లు కోసూరు అవినాష్, మత్తి శివపార్వతి, మండల పార్టీ కార్యదర్శి పప్పుశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కమ్మిలి మారిబాబు, కమ్మిలి సాయి భార్గవ, గుగ్గిలం అనీల్, గుగ్గిలం గాయత్రి, పెనుమాక రమేష్, ఆకుల నవీన్, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆయా శిబిరాలకు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి తమ సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారు. అభిమానులు నూతన సభ్యత్వాలు పొందారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్





**కృష్ణా మచిలీపట్నం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

స్థానిక జిల్లా కోర్ట్ సెంటర్లోని రెవెన్యూ కళ్యాణ మండపం నందు కలెక్టరేట్ పరిపాలన అధికారిని (AO) కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు

# లంకతోటలో ఘనంగా రామాలయ ప్రతిష్ట

## ప్రతిష్ఠా మహోత్సవంలో మండలి వెంకట్రామ్





**చల్లపల్లి ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి మండలం పాగోలు శివారు లంకతోట గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవ ఘనంగా జరిగింది. వేద పండితులు ప్రత్యేక పూజలు యాగాది క్రతువులు నిర్వహించి నూతన దేవత విగ్రహాలు ప్రతిష్టించారు. కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి ప్రతిష్ట మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, టిడిపి మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మేకా బంగారు బాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, టీడీపీ నేత వీర్ల మధు, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# వర్చువల్ ల్యాబ్ వెబ్సైట్ ఉపయుక్తం

## - జే ఎన్ టి యూ ఆచార్యులు శంకర్

**కృష్ణా విశ్వవిద్యాలయం మచిలీపట్నం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

ఐఐటి ఆచార్యులు పొందుపరచిన సాంకేతిక సమాచారం తో నడుస్తున్న వర్చువల్ ల్యాబ్ వెబ్సైట్ ను ఇంజనీరింగ్ విద్యార్థులు అనుసరించాలి ఆనీ అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య వి. శంకర్ సూచించారు. శుక్రవారం నాడు కృష్ణా విశ్వవిద్యాలయానికి విజిటింగ్ ప్రొఫెసర్ గా విచ్చేసి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి సాంకేతికంగా కొన్ని సూచనలు మెళకువలు చెప్పే క్రమంలో ముఖ్యంగా వర్చువల్ ల్యాబ్స్ అనే వెబ్ సైట్ గురించి దానిలో భారతదేశంలోని వివిధ ఐఐటీలలో పనిచేసే ప్రొఫెసర్లు పొందుపరిచిన సాంకేతిక విద్యా వివరాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే అంశాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే చాలా అంశాలను ఆచార్య వి శంకర్ చర్చించారని వాటిని మీ భవిష్యత్తును మలుచుకునే క్రమంలో సక్రమంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మండలకేంద్రమైన వెల్దుర్తి గ్రామానికి చెందిన ఎడవల్లి గురవయ్య (76) కొంతకాలంగా బస్టాండ్ సమీపంలో ఒంటరిగా జీవనం సాగిస్తూ చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవించేవాడు. ఈనెల 24న తన గుడిసెలో ఉరివేసుకుని మృతి చెందినట్లు స్థానిక అధికారులు గుర్తించారు. విషయం తెలుసుకున్న విఆర్ఓ దుర్గాభవాని తహసీల్దార్, పోలీసులకు సమాచారం అందించారు. మూడు రోజుల పాటు మృతుడికి బంధువులు ఉన్నారా అని పోలీసులు విచారణ జరిపినా ఎవరూ ముందుకు రాకపోవడంతో గురువారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసులు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మెట్టు గోవిందరెడ్డిని సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ సభ్యులు పోలీసుల అభ్యర్థన మేరకు శుక్రవారం అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్. రుక్మిణి, తాడూరి శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, పి. హరిబాబు, ఎం. పాపిరెడ్డి, ప్రసాదు, అందుగుల చంద్రయ్య, సాల్మన్ ఖాన్, గంద్రకోట శివసుందర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శవాన్ని అంత్యక్రియలు కొరకు తీసుకువెళుతున్న సభ్యులు

# జిల్లాలో కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

### ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ లు

### ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలి లేని పక్షంలో ఉధృతం చేస్తాం





**మచిలీపట్నం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

కృష్ణాజిల్లాలో అంగన్వాడీల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా కృష్ణా జిల్లాలో అన్ని ఐసిడిఎస్ కార్యాలయాలు వద్ద అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలను చేపట్టారు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది పలు సంఘాలు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు తెలిపారు ఈ నేపథ్యంలో గత రెండు రోజుల నుండి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలను చేపట్టారు జిల్లా స్థాయిలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం కూడా కొనసాగింది ఈ రిలే నిరాహార దీక్షలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు ప్రభుత్వం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు తో మారుమ్రోగించారు అంగన్వాడీల నిరసన నినాదాలు తో మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంతం మారుమ్రోగింది ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు అంగన్వాడీల సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో పరిష్కరించకపోతే మార్చి విజయవాడలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తక్షణమే అంగన్వాడీల సమస్యలపై చర్చ జరగాలని వారి డిమాండ్ చేశారు మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమం ప్రభుత్వానికి కలిగే విధంగా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు

# ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా



**కొల్లిపర ఫిబ్రవరి 27 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గోసే రాజారావు వైద్య చికిత్స కోసం తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) నుంచి రూ. 4,00,000/- ఆర్థిక సహాయం మంజూరైంది.

ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన LOC (Letter of Credit)ను ఈ రోజు (27-02-2026) రాజారావు కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దు అని మంత్రి హామీ ఇచ్చారు.

# నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## లెడ్ కాన్ఫిడెన్స్ కార్యక్రమం విజయవంతం



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణంలోని నారాయణ స్కూల్‌లో నిర్వహించిన లెడ్ కాన్ఫిడెన్స్ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను విశేషంగా చాటుకున్నారు. గత తొమ్మిది నెలలుగా అభ్యసించిన విద్యను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శిస్తూ విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా క్లస్టర్ ప్రిన్సిపాల్ జానకిరామిరెడ్డి, ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, ప్రైమరీ జిల్లా ఆర్ డ డి ఇన్‌చార్జి వాణి, జెడ్‌సీవో గౌసియా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా లెసన్ ప్లానింగ్ రూపొందించి బోధన నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడం ద్వారా వారి సృజనాత్మకత, అవగాహన స్థాయి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ గౌసియా, ఇన్‌చార్జి ఉదయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో వృద్ధులను మోసం చేయడానికి యత్నం చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ

## అప్రమత్తతతో సైబర్ నేరగాళ్ల కుట్ర భగ్నం.

**మచిలీపట్నం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం ఈడేపల్లి ప్రాంతానికి చెందిన పెద్దిరెడ్డి హరినాథ్ గారు (రిటైర్డ్ బెల్ కంపెనీ ఉద్యోగి) తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుండి వీడియో కాల్ రావడంతో లిఫ్ట్ చేయగా, ఫోన్‌లో పోలీసు యూనిఫామ్ ధరించిన వ్యక్తి తాను పూణే నుండి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ATC) అధికారి అని పరిచయం చేసుకొని, మీపై సీబీఐ కోర్టులో అరెస్ట్ వారెంట్ జారీ అయిందని, నలుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయగా వారి వద్ద నుండి మీ ఏటీఎం కార్డు స్వాధీనం చేసుకున్నామని, మీరు వారికి సహకరించారని ఆరోపిస్తూ "మిమ్మల్ని డిజిటల్‌గా అరెస్ట్ చేస్తున్నాము" అంటూ భయభ్రాంతులకు గురి చేశాడు.

తదనంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు వీడియో కాల్‌లోనే ఉంచి, వారి ప్రతి కదలికపై నిఘా ఉంచుతూ మానసిక ఒత్తిడికి గురిచేశారు. ఈ సందర్భంగా ఇంట్లో అద్దెకు ఉంటున్న మణి అనే వ్యక్తి వారి అనుమానాస్పద పరిస్థితిని గమనించి ఆరా తీయగా, "నేను డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నాను" అని హరినాథ్ గారు చెప్పడంతో ఇది సైబర్ మోసం కావచ్చని అనుమానించి వెంటనే చిలకలపూడి పోలీసులకు సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న వెంటనే చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ గారు వారి ఇంటికి చేరుకొని వృద్ధ దంపతులకు భరోసా ఇచ్చి ధైర్యం కల్పించారు. అనంతరం సదరు నకిలీ పోలీసులను వీడియో కాల్‌లోకి తీసుకుని వెనుక నుండి ప్రశ్నించగా, కంగుతిన్న సైబర్ మోసగాడు వెంటనే కాల్ కట్ చేసి పరారయ్యాడు.

ఈ సందర్భంగా సీఐ షేక్ అబ్దుల్ నబీ గారు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యా సాగర్ నాయుడు., ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, "డిజిటల్ అరెస్ట్" అనే పదం చట్టంలో ఎక్కడా లేదని, ఇది పూర్తిగా సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలిపారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ తరహా మోసాలు చేసి కోట్లు కొల్లగొడుతున్నారని, ఎవరైనా పోలీసుల పేరుతో వీడియో కాల్ చేసి బెదిరించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సమయానికి స్పందించి సైబర్ మోసాన్ని అడ్డుకున్న చిలకలపూడి సీఐ గారికి వృద్ధ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజలకు విజ్ఞప్తి:

"డిజిటల్ అరెస్ట్" అనే పదం చట్టంలో లేదు. ఇది సైబర్ నేరగాళ్ల కొత్త మోసపూరిత పద్ధతి మాత్రమే. అప్రమత్తంగా ఉండండి అనుమానాస్పద కాల్స్, వీడియో కాల్స్, బెదిరింపులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీరు అవగాహన పొంది, నలుగురికి తెలియజేయండి

# మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి విద్యా బోధన





**- మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్**

**- పదవ తరగతి విద్యార్థులకు డివిఆర్ ప్రేరణ తరగతులు**

**మచిలీపట్నం ఫిబ్రవరి 27 : లక్ష్యం న్యూస్**

మునిసిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదవ తరగతి విద్యార్థులకు విద్యాబోధన జరుగుతోందని మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలేఖాన్ పేట మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ సలహాదారుడు దిట్టకవి వెంకటేశ్వరరావు ప్రేరణ తరగతులు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే భయం లేకుండా ఉండాలన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల్లో ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు రాయాలన్నారు. పరీక్షల సమయంలో వేళకు నిద్ర పోవాలన్నారు. సాత్విక ఆహారాన్ని భుజించాలన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ హసీం బేగ్ మాట్లాడుతూ, కాలేఖాన్ పేటలో 560 మార్కులు సాధించిన మైనారిటీ విద్యార్థిని ఒకరికి ఇంటర్ లో ఫీజు తానే చెల్లిస్తానని వాగ్దానం చేశారు. జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 175 మానవతా శాఖల్లో 60 వేలమంది పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ రావు, మాజీ కౌన్సిలర్ బొడ్డు శ్రీను, యోగ మాస్టర్ బత్తిన నాగ సుభాషిణి పాల్గొన్నారు ఈ సందర్భంగా దిట్టకవి వెంకటేశ్వరరావు నాగ సుభాషిణిని ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర సాగునీటి రంగానికి పట్టిన గ్రహణం గత ప్రభుత్వం.

## మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి.

- 200కు పైగా పనుల్ని ప్రీ క్లోజర్ చేసి, రూ.18 వేలకోట్లకు పైగా బకాయిలు పెట్టిన ఘనత గత ప్రభుత్వానిది.
- నాటి పాలకులు రైతాంగ సమస్యల్ని రాజకీయాంశంగా వాడుకుని లబ్ధి పొందారు.
- పోలవరంపై రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి కేవలం 2.5 శాతం పనులతో సరిపెట్టారు
- చంద్రబాబు నాయకత్వంలోనే పోలవరం 88శాతం పూర్తైంది
- కూటమి ప్రభుత్వం సాగునీటి రంగానికి రూ.52,724 కోట్లు కేటాయించి, 20 నెలల్లో 25,948 కోట్లు ఖర్చు చేసి, వ్యవసాయరంగ పురోగతికి బాటలు వేసింది
- నియోజకవర్గ సాగు తాగునీటి అవసరాలకు సాగర్ జలాలు అందించడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలి.
- రూ.6వేల కోట్లతో చేపట్టిన వైకుంఠపురం-నకరికల్లు ప్రాజెక్టు పూర్తిపై స్పష్టత ఇవ్వాలి.
- 2018లో రూ.300కోట్లతో చేపట్టిన గుంటూరు ఛానల్ ను పొడిగిస్తే నియోజకవర్గ రైతాంగానికి మేలు జరుగుతుంది.

**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 27 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ధృఢ సంకల్పంలో భాగంగా, కూటమిప్రభుత్వం సాగునీటి రంగానికి రూ. 52,724 కోట్ల నిధులు కేటాయించిందని, ఈ 20 నెలల్లోనే 25,948 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రధాన సాగునీటి ప్రాజెక్టులతో పాటు, మధ్య చిన్నతరహా ప్రాజెక్టుల నిర్మాణ పనుల్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం - రైతుల ప్రయోజనాలు, భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖ పరిధిలోని పథకాలకు నిధుల కేటాయింపులు అన్న అంశంపై సభలో గురువారం జరిగిన లఘుచర్చలో ప్రత్తిపాటి మాట్లాడారు.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరంతో పాటు, ఉత్తరాంధ్ర,రాయలసీమలోని పలు ప్రధాన ప్రాజెక్టుల పూర్తే లక్ష్యంగా ప్రభుత్వం వడివడిగా ముందుకు సాగడం రాష్ట్ర రైతాంగానికి నిజంగా ఒక వరమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

### సాగునీటి రంగంపై గతపాలకుల నిర్లక్ష్యం రైతులకు అష్టకష్టాలు

రాష్ట్ర సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత పాలకులు, రైతుల్ని అష్టకష్టాలకు గురిచేశారని ప్రత్తిపాటి తెలిపారు. ఏపీ సాగునీటి రంగానికి పట్టిన గ్రహణం గత ప్రభుత్వమని, రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, పోలవరాన్ని కేవలం 2.5 శాతం మాత్రమే పూర్తిచేసిందన్నారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతినేవరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని గోదారి ప్రవాహానికి వదిలేసిందన్నారు. గత పాలకుల ఉదాసీనత వల్ల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పూర్తిగా పడకేసిందని, దాంతో ప్రజలకు సాగు, తాగునీరు, పారిశ్రామిక రంగానికి నీటి లభ్యత గగనమైపోయిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనులు గత



పాలకులని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. కుప్పం బ్రాంచ్ కెనాలకు నీళ్లిచ్చినట్టు సినిమా సెట్టింగులు వేసి ప్రజల్ని వంచించిన ఘనులు గత పాలకులన్నారు. గత పాలకులు సాగునీటి రంగాన్ని తమ ప్రచార ఆర్భాటానికి వాడుకున్నారన్నారు.. 200కు పైగా ప్రాజెక్టుల నిర్మాణ పనుల్ని ప్రీ క్లోజర్ చేసి, రూ. 18 వేలకోట్లకు పైగా బకాయిలు పెట్టిన ఘనత గత ప్రభుత్వానిదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు నాయకత్వంలోనే పోలవరం 88శాతం పూర్తి..

పోలవరం నిర్మాణం చంద్రబాబు నాయకత్వంలోనే 88 శాతం పూర్తయిందని, ఇది నిజంగా చరిత్రలో నిలిచిపోయే రికార్డు అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రజల సాగు తాగునీటి అవసరాలు తీర్చే పోలవరాన్ని వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం నిర్మాణపనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని,అలానే సాగునీటి కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టి, నీటిపారుదల వ్యవస్థను మెరుగుపడిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం 11,359 పనులు జరిగాయని, అందుకు గాను ప్రభుత్వం రూ. 878 కోట్లు కేటాయించిందన్నారు.

### నియోజకవర్గం భూములకు సాగర్ జలాలు అందేలా చూడాలి. రూ.6వేలకోట్లతో చేపట్టిన వైకుంఠపురం-నకరికల్లు ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పాలి

చిలకలూరిపేట నియోజకవర్గంలోని వంకాయలపాడు, కొండవీడు మేజర్లు, చిలకలూరిపేట పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్, తుర్లపాడు మేజర్ పనులపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తిచేశారు. నియోజకవర్గంలోని సాగుభూముల నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలోని చివరిభూములైనందున నీటిఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. వైకుంఠపురం నుంచి నకరికల్లు వరకు కృష్ణా జలాలు అందించే ప్రాజెక్టు దివంగత కోడెల శివప్రసాదరావు స్పీకర్ గా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని, దానిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఆ ప్రాజెక్టును నల్లమల సాగర్ కు అనుసంధానిస్తామని చెబుతున్నారని, ఎలా మార్చిన డిజైన్లు మారవు కాబట్టి.. రూ. 6వేలకోట్లతో చేపట్టిన ఆ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వాలని ప్రత్తిపాటి ప్రభుత్వాన్ని కోరారు. 2018లో రూ. 300 కోట్లతో చేపట్టాలనుకున్న గుంటూరు ఛానల్ పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. ఆ ఛానల్ పనులు ప్రారంభించి, దాన్ని పొడిగిస్తే చిలకలూరిపేట నియోజకవర్గం చివరి భూములకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందని, తాగునీటి సమస్య కూడా పరిష్కారమవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# 42 మంది విద్యార్థులు గైర్హాజరు


**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం హిస్టరీ, బోటనీ పరీక్షలకు 42 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ కళాశాలలో 349 మందికి 311 మంది, కృష్ణవేణి కళాశాలలో ఐదుగురు, పల్నాడు జూనియర్ కళాశాలలో 17 మందికి 13 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

# పేదల సొంతింటి కల - ప్రభుత్వం మద్దతు గా నిలుస్తోంది.

## మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి.

- ◆ గృహ నిర్మాణ రంగానికి రూ.6357 కోట్లు కేటాయించడం శుభపరిణామం
- ◆ పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న బాధ్యతలో ఇది తొలి విజయం
- ◆ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటిస్థలాలు పేదలకు ఉచితంగా ఇవ్వాలన్న సీఎం నిర్ణయానికి తిరుగులేదు
- ◆ 2014-19 మధ్య నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణ పూర్తికి ప్రభుత్వం సహకరించాలి
- ◆ టిడ్కో గృహాల్లో అన్నివసతులు కల్పిస్తే, నివాసానికి ప్రజలు సుముఖమే
- ◆ విద్య, వైద్యసౌకర్యాలు, ప్రార్థనామందిరాలు, దుకాణ సముదాయాలు, శ్మశానం, కమ్యూనిటీ భవనాలు, కల్యాణమండపాలు నిర్మాణాలు చేపట్టాలి
- ◆ గత ప్రభుత్వంలో జరిగిన ఇళ్లస్థలాల అవినీతిపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలి
- ◆ ప్రత్యేక విచారణ కమిటీ వేసి, అవినీతి పరుల్ని శిక్షిస్తేనే ప్రభుత్వంపై ప్రజల నమ్మకం రెట్టింపు అవుతుంది
- ◆ చిలకలూరిపేటలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, మాజీ అవినీతి మంత్రి దోపిడీపై సొంతపార్టీ వారే కోర్టులను ఆశ్రయించారు
- ◆ ప్రజా తిరుగుబాటుతో నాటి అవినీతి మంత్రి భూ యజమానుల నుంచి తీసుకున్న సొమ్మును వెనక్కిచ్చేశారు.
- ◆ ఇళ్లస్థలాలకు అవసరమైన భూమిని ప్రభుత్వం నుంచి ఎక్కువ ధర ఇప్పిస్తామని రూ.3 నుంచి రూ.10లక్షల వరకు చెక్కుల రూపంలో తీసుకున్నారు.



**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 27 (లక్ష్యం న్యూస్)**
పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న గొప్ప లక్ష్యసాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం గృహనిర్మాణ రంగానికి బడ్జెట్లో రూ.6,357 కోట్లు కేటాయించి, తమకంటూ ఒక మంచి ఇల్లు ఉండాలనుకునే పేదల భద్రత, గౌరవానికి మద్ధతుగా నిలుస్తోందని, భవిష్యత్ పై వారి కుండే నమ్మకాన్ని నిజం చేస్తోందని ప్రత్తిపాటి వివరించారు.శుక్రవారం శాసనసభలో గృహనిర్మాణ రంగానికి నిధుల కేటాయింపులు ప్రభుత్వ లక్ష్యం అనే అంశంపై జరిగిన చర్చలో మాజీమంత్రి ప్రసంగించారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్లనిర్మాణం కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటే, ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం : అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఏపీలోని కూటమిప్రభుత్వం 2024- 25 నుంచి, 2028-29 వరకు 17,63,761 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేదల కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం గొప్ప బాధ్యతతో ముందుకు వెళతోంది అనడానికి ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి చెప్పారు.

### షీర్ వాల్ టెక్నాలజీతో కట్టినందునే నేటికీ టిడ్కో ఇళ్లు చెక్కుచెదరలేదు చిలకలూరిపేటలో 4512 టిడ్కో గృహాలు పూర్తయితే 3వేల ఇళ్లలో నివాసముంటున్నారు.

2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం 2,04,600 ఇళ్లను యుద్ధప్రాదిపతికన షీర్ వాల్ పరిజ్ఞానంతో నిర్మించిందని, గత ప్రభుత్వం ఆ ఇళ్లను పూర్తిగా గాలికి వదిలేసినా, నేటికీ అవి చెక్కుచెదరకుండా ఉన్నాయంటే చంద్రబాబు తీసుకొచ్చిన సరికొత్త నిర్మాణ పరిజ్ఞానమే కారణమని ప్రత్తిపాటి తెలిపారు. ఆనాడు ఎలక్ట్రానిక్ డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయిస్తే, గత ప్రభుత్వం ఇష్టానుసారం అనర్హులకు కూడా ఇళ్లు కేటాయించిందన్నారు. చిలకలూరిపేటలో అప్పటి మంత్రి నారాయణ సహకారంతో 4,512 ఇళ్లను డ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే ఆ ఇళ్లన్నీ సకల హంగులతో పూర్తిచేసి 3వేల ఇళ్లలో కుటుంబాలు నివాసముండేలా చేయడం జరిగిందన్నారు. మరో 1008 గృహాల్లో చిన్నచిన్న నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మొత్తం 5520 ఇళ్లన్నీ కుటుంబాలతో నిండిపోతే, అక్కడే దాదాపు 20వేల మంది నివాసముంటారని ప్రత్తిపాటి తెలిపారు.

### టిడ్కో గృహ సముదాయాల్లో సకల వసతులు కల్పిస్తేనే నివాసానికి ప్రజలు ఇష్టపడతారు

టిడ్కో గృహాల్లో ఉండటానికి ఇళ్లు పొందినవారు ఆసక్తిగానే ఉన్నారని, కానీ అక్కడ వారికి అవసరమైన వివిధ రకాల మౌలికవసతులు కల్పించాలని కోరుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. విద్య, వైద్య భవనాలు. ప్రార్థనామందిరాలు, దుకాణ సముదాయాలు, కుల చేతి వృత్తుల వారికి అవసరమైన వసతులు, కల్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానం వంటి వాటిపై ప్రజల నుంచి అభ్యర్థనలు వస్తున్నట్లు ప్రత్తిపాటి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఏర్పాట్లు పూర్తయితే ముఖ్యమంత్రి అనుకున్న విధంగా టిడ్కో సముదాయాలు మరో మినీ పట్టణాలను తలపిస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వేలకోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ఇళ్లు పాడైపోకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా బహుళ అంతస్తుల భవనాలుగా నిర్మించిన టిడ్కో గృహాల్లో లిఫ్టుల సౌకర్యం కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

### 2014-19లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద గృహనిర్మాణ నిమిత్తం రూ.2.39 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందిస్తున్నాయని, దానిలో బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, రూ.లక్ష వరకు రాయితీ ఇస్తున్నామని, దానిలో జరిగే జాప్యాన్ని ప్రభుత్వం తక్షణమే తొలగించాలని ప్రత్తిపాటి కోరారు. 2014-19లో మొదలుపెట్టిన కొన్ని గృహాలు ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నాయని, ప్రతినియోజకవర్గంలో ఈ సమస్య ఉందని, చాలాచోట్ల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణదశలోనే నిలిచిపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. ఈ తరహా నిర్మాణాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. 2019-24 మధ్యకాలంలో చేపట్టిన గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు బిల్లులు అందుతున్నాయని, 2014-19 మధ్యకాలం నాటి నిర్మాణాల విషయమే ప్రశ్నార్థకంగా మారినందున ప్రభుత్వం తక్షణమే సమస్యపై స్పందించాలన్నారు.

### గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటిస్థలాలు ఇవ్వాలన్న నిర్ణయానికి తిరుగులేదు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రభుత్వాన్ని పేదలు జీవితాంతం గుర్తుంచుకునేలా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఇంటిస్థలాలు లేని గ్రామాల్లోని పేదలకు ఉచితంగా 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్లు ప్రభుత్వమే అందిస్తుందన్న నిర్ణయం తిరుగులేనిదని ప్రత్తిపాటి కొనియాడారు. ఇళ్ల స్థలాలు కావాలంటూ ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు వస్తున్నాయన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఈ తరహా ఆలోచన ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాల్లో ముందుగానే రోడ్లు, డ్రైనేజ్ లు, విద్యుత్ సౌకర్యం వంటి వసతులు కల్పించాకే పేదలకు స్థలాలు ఇస్తే బాగుంటుందని ప్రత్తిపాటి సూచించారు.

### సెంటు పట్టాలు, ఇళ్ల స్థలాల పేరుతో జరిగిన అవినీతిపై ప్రత్యేక విచారణ కమిటీ వేయాలి చిలకలూరిపేటలో భూ యజమానుల నుంచి ముందే రూ.3 నుంచి రూ.10లక్షలు వసూలు చేశారు.

గత ప్రభుత్వం నివాసానికి పనికిరాని భూములను పేదలకు ఇళ్లస్థలాలుగా ఇచ్చి, వారిని మోసగించిందని, రాష్ట్రంలో ఆనాడు ఇచ్చిన సెంటుపట్టాల్లో చాలావరకు నిరుపయోగంగానే ఉన్నాయని ప్రత్తిపాటి సభకు తెలియచేశారు. చిలకలూరిపేటలో గతపాలకులు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో జరిగిన అవినీతిపై సొంతపార్టీవారే కోర్టులకు వెళ్లారన్నారు. కేవలం ఇళ్లస్థలాల కోసమే 251 ఎకరాల భూమి కొన్నారని, దానిలో భాగంగా ప్రభుత్వం నుంచి అధికధర ఇప్పిస్తామని భూయజమానుల్ని మోసగించి, వారినుంచి ముందే రూ.3 నుంచి రూ.10 లక్షల వరకు చెక్కులు తీసుకొని గత ప్రజాప్రతినిధి, మాజీఅవినీతి మంత్రి భారీ దోపిడీకి పాల్పడ్డారని ప్రత్తిపాటి తెలియ చేశారు. ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్నారు. చిలకలూరిపేటలో జరిగిన అవినీతిపై మాజీమంత్రి విడదల రజినీ దోపిడీనీ నిరసిస్తూ సొంతపార్టీ వారే కోర్టులను ఆశ్రయించడంతో తీసుకున్న సొమ్ము వెనక్కు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. వినుకొండలోనూ ఇదేవిధంగా జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై కూటమిప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణ జరిపించాలని, అందుకోసం విచారణా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సభాముఖంగా కోరారు. ఇళ్ల స్థలాల పేరిట గత ప్రభుత్వం చేసిన భారీ దోపిడీని ప్రజల ముందు ఉంచి, అవినీతిపరుల్ని శిక్షిస్తేనే ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం మరింత బలపడుతుందన్నారు.

# ఆయేషా మీరా అంత్యక్రియలు పూర్తి




**తెనాలి ఫిబ్రవరి 27 ( లక్ష్యం న్యూస్,డెల్టా బ్యూరో )**



18 ఏళ్ల క్రితం హత్య గావింపబడిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా అవశేషాలను సిబిఐ అధికారులు శుక్రవారం ఆమె తల్లిదండ్రులు ఇక్బాల్ శంషాద్ బేగం లకు అప్పగించారు. తెనాలి చెంచుపేట ఈద్గా మైదానంలోని కబరిస్తాన్ ( స్మశాన వాటిక )లో శుక్రవారం ముస్లిం మత పెద్దల ఆచారాల ప్రకారం ఆయేషా మీరా అవశేషాలను పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనం ద్వారా ఎర్రటి బాక్సులో భద్రపరిచి విజయవాడ నుండి తెనాలి తీసుకువచ్చి కననం చేశారు. ఈ సందర్భంగా తెనాలి వివిఎస్ ఆర్ కళాశాల,ఓవర్ బ్రిడ్జి పెట్రోల్ బంక్ మీదుగా, చెంచుపేట ఈద్గా కబరిస్తాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాదులు ఈద్గా వద్ద విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు పై సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని, కోరారు. తెనాలి డిఎస్పీ బి. జనార్ధన రావు నేతృత్వంలో త్రీటౌన్ సీఐ ఎస్. సాంబశివరావు, ఎస్సై నక్కా ప్రకాష్ తమ బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

# లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించం అధికారులకు :

## డీఎల్‌డీఓ గాబ్రూ నాయక్ హెచ్చరిక



**మాచర్ల, ఫిబ్రవరి 27,( లక్ష్యం న్యూస్)**
ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాల సాధనలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించరాదని గురజాల డీ.ఎల్.డీ.ఓ, మాచర్ల నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి. గాబ్రూనాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'నియోజకవర్గ విజన్ టార్గెట్స్' సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.
నియోజకవర్గంలోని పలు మండలాలు, శాఖలు ఆశించిన స్థాయిలో పనితీరు కనబరచడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శాఖల మధ్య సమన్వయం లోపించడం వల్ల కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత లక్ష్యాల సాధనలో ఎలాంటి జాప్యాన్నీ సహించబోమని హెచ్చరించారు.
అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనితీరులో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దుకుని గడువులోగా లక్ష్యాలు సాధించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల మార్గదర్శకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. కేపీఐ లక్ష్యాలను 100 శాతం డేటా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, పీ4 విధానంలో స్థానిక భాగస్వామ్యంతో పురోగతి సాధించాలని సూచించారు.ఈ సమావేశంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు,కమిషనర్, తహశీల్దార్లు కిరణ్ కుమార్, ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్, వెల్దుర్తి తాసిల్దార్ రాజశేఖర్ నాయక్,లు, ఎస్‌హెచ్‌ఓలు, ఎంఈఓలు, ఎంఏఓలు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తౌషిక్ కుటుంబానికి సిపిఐ అండ

**కొండేపి పిబ్రవరి 27 లక్ష్యం న్యూస్:**



కౌశిక్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు సి.పి.ఐ ఆలంబనగా నిలుస్తుందని ఆ క్రమంలోనే ఈనెల 28న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య సింగరాయకొండ వస్తున్నట్టుగా జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి తెలిపారు.
**వివరాల్లోకి వెళితే**
ప్రకాశం జిల్లా సింగరాయకొండ శ్రీ చైతన్య నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్ లో ఫిబ్రవరి 14వ తేది జరిగిన 6 వ, తరగతి విద్యార్థి సయ్యద్.తౌషీక్ (11) అనుమానాస్పద మృతిపై న్యాయం కోసం పోరాటం చేస్తున్న వారి కుటుంబానికి అండగా నిలవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో శనివారం 3 గంటలకు ఆయన మొదటిగా విద్యార్థి చదివిన శ్రీ చైతన్య స్కూల్ ని పరిశీలించి తదుపరి సరస్వతి కల్యాణ మండపంలో ప్రెస్ మీట్ నిర్వహిస్తారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజలు విరిగా పాల్గొని తౌశిక్ కుటుంబానికి అండగా నిలవాలని సిపిఐ మండల కార్యదర్శి బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు జాకీర్ కోరారు.

# అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు.

**మొవ్వ ఫిబ్రవరి 27: (లక్ష్యం ప్రతినిధి):**
ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొవ్వ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మొవ్వ సిడిపిఓ ఆఫీసు వద్ద రిలే నిరాహార దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు ప్రారంభించారు. 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె చేయడం జరిగింది. అప్పటి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం కోసం మినిట్స్ కమిటీ వేసి ఆమోదించారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం మేము అధికారం లోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు సమస్యలు పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అయిన మా సమస్యల పై దృష్టి పెట్టి వేతనాలు పెంపు , గ్రాడ్యుటీ పెంచి అమలు చేయాలని , మే నెల అంతా వేసవి సెలవులు వర్తింపు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మినీ



సెంటర్లను మెయిన్ సెంటర్ల గా మార్చాలని తదితర సమస్యలపై ప్రాజెక్ట్ స్థాయిలో ఫిబ్రవరి 23 ,24 తేదీల్లో, జిల్లాస్థాయిలో 26 27 రాష్ట్రస్థాయిలో మార్చి 2 న ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దగాని రాజారత్నం , కార్యదర్శి టి శివకుమారి, గౌరవ అధ్యక్షురాలు



ఎస్ విజయలక్ష్మి, కోశాధికారి సిహెచ్ సునీత, సెక్టార్ లీడర్ లు వేదవతి, నాగమల్లేశ్వరి, ఇందిరా, కే నాంచారమ్మ, కిరణ్మై, నవామణి, ప్రాజెక్ట్ స్థాయిలో టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగినది. సిఐటియు మండల నాయకులు సిహెచ్ సుబ్రమణ్యం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

# ఉద్యమి స్ఫూర్తితో జనసేన సభ్యత్వాల నమోదును విజయవంతం చేయండి

### విజయవాడ పార్లమెంటు ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ పిలుపు

**మైలవరం, ఫిబ్రవరి 27: ( లక్ష్యం ప్రతినిధి):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఉద్యమి స్ఫూర్తితో జనసేన సభ్యత్వాలు నమోదును విజయవంతం చేయాలని నరసాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పరిశీలకులు బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక బోసుబొమ్మ సెంటర్లో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. గతంలో 50 వేల పైబడి సభ్యత్వాలు ఉన్నాయని ప్రస్తుతం లక్ష యాభై వేలకు పైబడి సభ్యత్వ నమోదును చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం




చేయాలన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ పార్టీ చేయని విధంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జన సైనికునికి ప్రమాదం ఏర్పడితే బీమా సదుపాయాన్ని తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కల్పించినట్లు ఆయన వెల్లడించారు. పవన్ కళ్యాణ్ చొరవతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని నూటికి నూరు శాతం ఫలితాలను గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజులలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని




ఉదయభాను మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రతి జన సైనికుడు, వీర మహిళ చురుకుగా పాల్గొని ఎక్కడికక్కడ సభ్యత్వ నమోదును సేకరించి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి అక్కల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసి చైర్మన్ పోనకళ్ళ నవ్యశ్రీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సీలం బ్రహ్మయ్య, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియ శెట్టి శ్రీకాంత్, మైలవరం పట్టణ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారముతో దేవస్థాన ముఖ ద్వారము నిర్మాణమునకు శంకుస్థాపన



**పెదకాకాని ఫిబ్రవరి 27. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానముకు సంబంధించిన వై జంక్షన్ వద్ద దేవస్థాన ముఖద్వారము 60 లక్షల వ్యయముతో దాతలచే నిర్మాణము చేయుటకు శుక్రవారము దేవస్థాన ముఖ ద్వారమునకు భూమి పూజ నిర్వహించి శిలాఫలకము అవిష్కరించారు. ముఖద్వారము దాత కుటుంబ సభ్యులైన కుంచనపల్లి గ్రామము, తాడేపల్లి మండలము, గుంటూరు జిల్లా వాస్తవ్యులు తెన్నేటి వెంకటేశ్వరరెడ్డి ధవపవ పేరమ్మ, వీరి కుమారులు మహేష్‌రెడ్డి ధవపవ రూప, రాఘవరెడ్డి ధవపవ ప్రశాంతిలను దేవస్థాన అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక దర్శనము చేయించి, వేద ఆశీర్వచనము,శాలువాతో సత్కరించి ప్రసాదములు అందజేసి దాతలను అభినందించారు.ఈ కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, పాలకమండలి సభ్యులు చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జునరావు, భైరపనేని ధనలక్ష్మీ, కొండ లత, దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి, యక్స్ అఫిషియో సభ్యులు పేటేటి ధనమహేశ్వర ప్రసాదు, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు పెదకాకాని గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, పెదకాకాని గ్రామ ఉప సర్పంచ్ వలివేటి మురళీకృష్ణ, దేవస్థాన పాలకమండలి మాజీ ఛైర్మన్ దర్శి భాస్కరరావు, ఆలపాటి సత్యనారాయణ, మాజీ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శనివారం 28-2-2026

## ప్రభుత్వం తో చర్చల దిశగా యానాదుల సమస్యలు

### 5 రోజుకు చేరిన యానాదుల ధర్నా






**విజయవాడ తెనాలి ఫిబ్రవరి 27 (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో )**

యానాదుల కు ప్రత్యేక కోర్పోరేషన్,ఎస్టీ వర్గీకరణ కోరుతూ ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 5 వ రోజుకు చేరాయి.ఈ మేరకు ప్రభుత్వం నుండి చర్చలకు సుముఖత వచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.చిన్న పెంచలయ్య, కార్యదర్శి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నూరు అంకమ్మరావు, చేవూరు సుబ్బారావు, మధుసూదన్, కృష్ణవేణి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్భాటంగా కూటమి సర్కార్ శిలాఫలకం రోడ్డు వేయడం మరిచారు

**పెదకాకాని, ఫిబ్రవరి 27. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని సెంటర్ నుండి వెనిగండ్ల,అగతవరప్పాడు, రెడ్డిపాలెం కీ.మీ 0/0 నుండి 5/900 వరకు సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు అభివృద్ధి పరచుటకు ఎమ్ డి ఆర్ ప్లాన్ గ్రాంట్ నుండి కూటమి సర్కార్ రూ.350 లక్షలతో సిమెంట్ రోడ్డు వేటకు గత సంవత్సరం 10వ, నెలలో శిలాఫలకాన్ని వేసి శంకుస్థాపన చేశారు. అయితే అప్పుడు పది రోజుల్లో రోడ్డు ప్రారంభిస్తామని జరిగిన సభలో ప్రకటించారు. ఇప్పటికీ నెలలు గస్తున్న రోడ్డు వేయడం కూటమి సర్కార్ మర్చిపోయారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పట్లో కూటమి సర్కార్ గ్రామ సర్పంచి పేరు లేకుండా కూడా ఆర్భాటంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారని, తీరా ఇప్పటివరకు కూడా సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు ప్రారంభించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షాకాలంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి, చలికాలం పోయి, ఎండాకాలం వచ్చింది. ఎండాకాలంలో ప్రారంభించక పోతే మరలా వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, గ్రామ ప్రజలు, ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి సర్కార్, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు



పడకుండా చూడాలని కోరుకుంటున్నారు.

నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్డు వేయుటకు ఎటువంటి చర్యలు చేయకపోవడం అత్యంత అమానుషం. ఇప్పుడు వర్షాలు లేవు కాబట్టి రోడ్డుపై నీళ్లు నిలవకుండా ఉంటుందని, ఏమాత్రం వర్షం పడటం జరిగిన కెనరా బ్యాంకు నుండి పాత పోలీస్ స్టేషన్ రోడ్డు వరకు మొత్తం జలమయం అవుతుంది.

1 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ

2.కాకాని, వెనిగండ్ల వెళ్లే రోడ్డు గత 2025, సెప్టెంబర్ నెలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేసి సుమారు ఐదు నెలలు కావస్తున్న ఇంతవరకు ఆ రోడ్డుకు మోక్షం లేదు.

కంతేటి ఎలమందరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు- పెదకాకాని

3. ఆర్భాటంగా శంకుస్థాపన చేసి సీసీ రోడ్డు, సైడ్ సైడ్ డ్రైనేజీలు మరిచారు. వర్షాకాలం వస్తే కాకాని సెంటర్ కి వెళ్లాలంటేనే నరకయాతన అనుభవించాల్సి వస్తుంది.

బడుగు బలహీన వర్గాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కండెల నాగరాజు

**వివరణ:-** కాంట్రాక్టర్ వేరే పనిలో ఉండటంవల్ల, అదిగాక అక్కడ కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని అవన్నీ అయిపోయిన తర్వాత ఒక వారంలో మొదలు పెడతారు. ఆర్ అండ్ బి అధికారులు

## ప్రజా దర్బార్ కు 40 అర్జీలు

**చీరాల ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్:**



ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం అధిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అదేశానుసారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పి ఫోర్ సిబ్బంది నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలు స్వీకరించారు, మొత్తం 40అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణం కోసం మరియు ఇంటి స్థలము కోసం 19 పెన్షన్స్ 12, పలు సమస్యలపై 9, కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, ఏఎంసి డైరెక్టర్ పద్మిని, పట్టణ అధ్యక్షుడు సురేష్, నాగలక్ష్మి, రాణి, కూటమి నాయకులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో మాచర్ల.. ఆధునిక హంగులతో ప్రభుత్వ ఆసుపత్రి:

### ప్రభుత్వఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు మాచర్ల వాసు

**మాచర్ల, ఫిబ్రవరి 27, (లక్ష్యం న్యూస్)**

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సారథ్యంలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు మాచర్ల వాసు ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమగ్ర వికాసమే ధ్యేయంగా పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పట్టణం సరికొత్త రూపురేఖలు సంతరించుకోనుందని వివరించారు.

**వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్**

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచేందుకు చర్యలు వేగవంతం చేశామని వాసు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు ప్రక్రియ పూర్తయ్యిందని, నిర్మాణ పనులు చురుగ్గాసాగుతున్నాయని చెప్పారు.దూరప్రాంతాల నుండి వచ్చే రోగులు, వారి సహాయకులు పడుతున్న ఇబ్బందులను గమనించి, వారి కోసం రూ. 30 లక్షల వ్యయంతో అత్యాధునిక విశ్రాంతి గదులను నిర్మించినట్లు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**

వైద్యరంగంతో పాటు మౌలిక వసతుల కల్పనలోనూ మాచర్ల ముందంజలో ఉందని ఆయన వివరించారు.

పట్టణంలోని మొత్తం 31 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు.పట్టణ మీదుగా వెళ్లే ప్రధాన రహదారి (హైవే) విస్తరణ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని, దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా, పారదర్శకమైన పాలన అందిస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా



తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే జూలకంటి కృషి చేస్తున్నారని, ప్రజలు ఈ అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని మాచర్ల వాసు ఈ సందర్భంగా తెలిపారు.

## దేశ ప్రజల స్వేచ్ఛ - స్వాతంత్రం కోసం పోరాడి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

### పి.డి.ఎం రాష్ట్ర కార్యదర్శి జి.రామకృష్ణ

బ్రిటీష్ వారిని మించి - అణచివేత లకు గురి అవుతున్న మన దేశ ప్రజలు

పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు దేశ వనరులు,సంపదను కట్టబెడుతున్న పాలకులు

పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీలు చేస్తున్న పాలకులు

దేశంలోని రైతులు, కార్మికులు, ప్రజలపై రోజు రోజుకు పెరుగుతున్న అధిక ధరలు, పన్నుల భారం.

దేశాన్ని మరింత పేదరికం లోకి నెట్టివేస్తున్న పాలకులు.










**చిలకలూరిపేట ఫిబ్రవరి - 27 (లక్ష్యం న్యూస్)**

బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ 95 వ సంస్మరణ సభ కార్యక్రమం దేశ భక్త ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు పిడిఎం రాష్ట్ర కార్యదర్శి జి. రామకృష్ణ అధ్యక్షతన స్థానిక అశ్వకుల్లా ఖాన్ కాలనీలో శుక్రవారం జరిగింది.

పిడీఎం,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ అణిచివేత లకు వ్యతిరేకంగా దేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాడి 1931 ఫిబ్రవరి 27వ తేదీన అమరుడయ్యాడని ఆ వీరున్ని స్మరించుకుంటూ దోపిడీ పీడన అణచివేత లేని, సమ సమాజం భారతదేశంలో నెలకొల్పాలని, నేటి పాలకులు అదానీ, అంబానీ లాంటి పెద్ద పెట్టుబడిదారులకు దేశ వనరులను, సంపదను కట్టబెడుతూ వారు బ్యాంకులకు ఎగ్గొట్టిన లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీలు చేస్తూ వారి ప్రయోజనాలు నెరవేరుస్తూ మరోవైపు దేశంలోని రైతులు, కార్మికులు, ప్రజలపై రోజురోజుకు అధిక ధరలు, పన్నుల భారం మోపి మరింత పేదరికంలోకి నెట్టివేస్తున్నారని, ఈ విధానాలను ప్రశ్నిస్తున్న మేధావులపై పౌర హక్కులు, ప్రజాసంఘాల నాయకులు పై నిర్బంధ చట్టాలు మోపి జైళ్ళ పాలు చేస్తున్నారని, బ్రిటిష్ వాడిని మించి ఈ దేశ ప్రజలపై అణచివేతలకు పాల్పడుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటాన్ని కొనసాగిద్దాం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు నల్లపాటి రామారావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శికిఖినం చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 27 (లక్ష్యం న్యూస్)**

నియోజకవర్గంలోని గణపవరం గ్రామం ఒక రాజకీయ చైతన్యానికి వేదికైంది. స్థానిక మండలనేని ఫంక్షన్ హాల్ నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణుల నుండి విశేష స్పందన లభించింది.

**ముఖ్య అతిథుల సందేశం - పార్టీ బలోపేతం**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, విశిష్ట అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఇంచార్జ్ గాదె వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్రియాశీలక సభ్యత్వం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, క్రమశిక్షణతో కూడిన రాజకీయాలే జనసేన బలం అని వారు స్పష్టం చేశారు.

**మండలనేని చరణ్ తేజ చొరవ - కార్యకర్తల ఉత్సాహం**

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మండలనేని చరణ్ తేజ కీలక పాత్ర పోషించారు. తెర వెనుక ఉండి కార్యక్రమ రూపకల్పన చేయడమే కాకుండా, కార్యకర్తలను సమన్వయపరుస్తూ వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. చరణ్ తేజ నాయకత్వంలో కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై అతిథులు ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.

**సత్కారాలు**

కార్యక్రమం అనంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులను ఘనంగా గౌరవించుకున్నారు. రాష్ట్ర కో-కన్వీనర్ పెంట్యాల బాలాజీ, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, మరియు మండలనేని చరణ్ తేజలను శాలువాతో సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీనివాస్, పెదకూరపాడు పిఓసి ఎర్రం శెట్టి రామకృష్ణ, గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు ,టౌన్ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్ ఏఎంసీ డైరెక్టర్ లీలా కిషోర్, కూరపాటి శివశంకర్, తదితరులు ఉన్నారు.



## మోటారు త్రిచక్ర వాహనాలకై ఇంటర్వ్యూలు పూర్తి



**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 100% సబ్సిడీ పథకం కింద లోకోమోటార్ దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటరైజ్డ్ త్రీ వీలర్ల మంజూరు కోసం ఈ రోజు జాయింట్ కలెక్టర్ / ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ, బాపట్ల జిల్లా, వారి అధ్యక్షతన కలెక్టరేట్ లో, ఇంటర్వ్యూలు నిర్వహించబడినవి .మొత్తం 109 దరఖాస్తులు అందగా, అందులో 92 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలకు సంయుక్త కలెక్టర్ గారు అధ్యక్షత వహించి, అభ్యర్థులకు పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను వివరించి, బాపట్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 10 చొప్పున మొత్తం 60 వాహనములు త్వరలో మంజూరు చేస్తారని , అదేవిధంగా మంజూరులో 50% వాటా స్త్రీలకు ప్రాధాన్యత కల్పిస్తారని ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులకు వారికి రిజర్వేషన్ ప్రకారం మంజూరు చేయబడునని తెలియజేయడమైనది. కమిటీ సభ్యులైనటువంటి ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉపసంచాలకులు బాపట్ల రవాణా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, ఆర్థోపెడిక్ సర్జన్, మరియు సహాయ సంచాలకులు, విన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగినది.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి, అర్హులైన లబ్ధిదారులను మోటారు మూడు చక్రాల వాహనాలు త్వరలో అందజేయ బడునని ఈ సందర్భంగా తెలియజేసారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, లక్ష్యం ప్రతినిధి**

విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామ వాస్తవ్యులు వేముల రంగారావు , భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు రాకేష్, పున్నితల వివాహ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం వారి నివాసంలో ప్రత్యేకంగా వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

### ప్రేమ, సోదరభావానికి ప్రతీక రంజాన్











**చిలకలూరిపేట, ఫిబ్రవరి 27 (లక్ష్యం న్యూస్)** పట్టణంలోని మద్దినగర్ మరియు రహమత్ నగర్ ప్రాంతాల్లో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు గురువారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గారు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. సాయంత్రం 7:00 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ స్వయంగా పాల్గొని అందరికీ ఇఫ్తార్ కిట్‌లను పంపిణీ చేశారు.

మద్దినగర్, రహమత్ నగర్‌లలో ఆధ్యాత్మిక వాతావరణం

రంజాన్ మాసం పవిత్రతను చాటిచెబుతూ, పేద ధనిక భేదం లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉద్దేశంతో ఈ విందు ఏర్పాటు చేసినట్లు రఫాని గారు పేర్కొన్నారు. మద్దినగర్ మరియు రహమత్ నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సామరస్యానికి వేదికైన ఇఫ్తార్ విందు

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు కౌన్సిలర్లు మరియు ప్రముఖులు పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే తమ లక్ష్యమని, మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి విందును ఆరగించారు.



## ఫిలిం కార్పొరేషన్ పదవీ భర్తీ ఎప్పుడు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 27,(లక్ష్యం న్యూస్)

రాజకీయ,సినీ రంగాలకు చాలా దగ్గర సంబంధాలు ఉంటాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ పవన్ కళ్యాణ్ సినిమా రంగానికి చెందిన వారే. కూటమి గెలిస్తే ఏపీలో సినీ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. దీనికి తోడు మొన్న ఎన్నికల్లో చిత్ర పరిశ్రమ అంతా కూటమి గెలవాలని కూడా భావించింది. అయితే గెలిచిన తర్వాత ఏపీ ప్రభుత్వం సినీరంగం విషయంలో సైలెంట్ గా ఉంది. అటు తెలుగు చిత్ర పరిశ్రమ సైతం ఏపీ కంటే తెలంగాణ ప్రభుత్వం విషయంలోనే ఆసక్తిగా ఉంది. ఏపీలో సైతం సినీ రంగానికి సంబంధించిన నియామకాలు కానీ.. ఎటువంటి చర్యలు కానీ లేవు. ముఖ్యంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇంతవరకు భర్తీ చేయలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటనే ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని భర్తీ చేసింది. పోసాని కృష్ణమురళిని నియమించింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఆ పదవి భర్తీ చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ పదవిలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజును నియమించింది. ఏపీలో మాత్రం అదిగో ఇదిగో అంటూ రెండేళ్లు దాటిపోయింది. అయితే ఈ పదవి కోసం కూటమిలో చాలామంది ఆశావహులుగా ఉన్నారు. పైగా సినీ రంగానికి చెందిన పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉండగా.. నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇంకోవైపు మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్సీగా ఉన్నారు. వీరంతా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి తమవారికి కట్ట పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి సినీ గ్లామర్ ఎక్కువ. ఆ పార్టీలో చాలామంది పనిచేశారు కూడా. ఒకప్పటి స్టార్ హీరోయిన్స్ జయప్రద, శారద లాంటివారు పనిచేశారు. ప్రస్తుతం రాఘవేంద్రరావు, అశ్విని దత్, మురళీమోహన్ లాంటి వారు ఉన్నారు. జనసేనలో సైతం సినీ గ్లామర్ ఉంది. బిజెపిలో దివంగత కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఉన్నారు. అయితే ప్రస్తుతం ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి విపరీతమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో పవన్ కళ్యాణ్ ఏఎం రత్నం కు పదవి ఇవ్వాలన్న కోరికను బయటపెట్టారు. అది కూడా సీఎం చంద్రబాబు నిర్ణయించాల్సి ఉంటుందని షరతు పెట్టారు. వీలైనంత త్వరగా ఈ పదవిని భర్తీ చేయాలని సినీ పరిశ్రమ నుంచి వస్తోంది. మరి సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## 7న పెద్ద స్టీల్ ప్లాంట్ ప్రారంభం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 27,(లక్ష్యం న్యూస్)

ఏపీలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గర మార్చి 7న ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు మిట్టల్ సంస్థ ట్వీట్ చేసింది. రూ.1.35 లక్షల కోట్లతో.. రూ.2,200 ఎకరాల్లో ఈ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు క్యూకట్టాయి.. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పుడు ఒక్కొక్క పరిశ్రమకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. తాజాగా మరో ప్రతిష్టాత్మక సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన కోసం ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఏఎంఎన్ఎస్ (ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా) సంస్థ అనకాపల్లి జిల్లాలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మార్చి 7న శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏఎంఎన్ఎస్ యాజమాన్యం శంకుస్థాపనకు సంబంధించిన వివరాలను 'ఎక్స్' ద్వారా ప్రకటించింది.చాలా కాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నామంటూ ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పేర్కొంది. ట్వీట్‌లో శంకుస్థాపనకు సంబంధించి కంపెనీ ఫోటోతో పాటుగా, గూగుల్ మ్యాప్, ఇతర వివరాలను కూడా ప్రస్తావించింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు, రాష్ట్రమం్ర తులు హాజరవుతారనే చర్చ జరుగుతోంది.. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న నక్కపల్లి మండలంలో ప్రాంతాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటుగా అధికారులు పరిశీలించారు. ఈ మేరకు అక్కడ భద్రతా ఏర్పాట్లను కూడా పరిశీలించారు.ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్‌ను దాదాపు రూ.1.35 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. ఈ భారీ పరిశ్రమను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూమిని ఏపీ ప్రభుత్వం కేటాయించింది. ఎకరా రూ.51,39,690 ధరకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు కోసం తొలిదశలో 2,200 ఎకరాలు కేటాయించారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు రాయితీలు, ప్రోత్సాహకాలతో ప్యాకేజీ కూడా ప్రకటించింది. అయితే ఈ స్టీల్ ప్లాంట్ తొలిదశ ప్రాజెక్టు పురోగతిని బట్టి రెండోదశ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ఉంటుంది. మొత్తం మీద ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మరో ముందడుగు పడబోతోంది.

## వైసీపీ ఓటు బ్యాంక్ పరీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 27, (లక్ష్యం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు హిందూ ఓటు బ్యాంక్ ఒక పెద్ద పరీక్షగా మారింది. గతంలో కుల సమీకరణాలు, సంక్షేమ పథకాలే ప్రాతిపదికగా సాగిన రాజకీయం, ఇప్పుడు ఆచారాలు ? సెంటిమెంట్ల వైపు మళ్లింది.కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా తిరుమల నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చింది. ఇది కేవలం ఒక నాణ్యత లోపం సమస్యగా కాకుండా, కోట్లాది మంది హిందువుల విశ్వాసాలకు సంబంధించిన అంశంగా మారింది. జగన్ స్వతహాగా క్రిస్టియన్ కావడం వల్ల హిందూ దేవాలయాల పట్ల, ఆచారాల పట్ల ఆయనకు గౌరవం లేదని కూటమి బలంగా ప్రచారం చేస్తోంది. గతంలో తాడేపల్లి ఇంట్లో శ్రీవారి ఆలయ సెట్ వేయడం లాంటివి ఇందుకు దోహదం చేస్తున్నాయి. వైఎస్సార్ హయాంలో తిరుమల రెండు కొండల వివాదం, జగన్ హయాంలో రథాల దగ్ధం వంటి పాత సంఘటనలను ఇప్పుడు నెయ్యి వివాదంతో ముడిపెట్టి ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.తిరుమల పర్యటన సందర్భంగా అన్యమతస్థులు ఇచ్చే డిక్లరేషన్ అంశం జగన్‌ను ఇరకాటంలో పెట్టింది. నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని కూటమి డిమాండ్ చేయగా, జగన్ తన పర్యటనను రద్దు చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇది హిందూ ఓటర్లలో ఒక రకమైన ప్రతికూల సంకేతాన్ని పంపిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీనిని కౌంటర్ చేయడానికే జగన్ ఇప్పుడు హిందూ సానుకూల ముద్ర కోసం ప్రయత్నిస్తున్నారు.తాజాగా పులివెందులలో నాగమల్లేశ్వర ఆలయ ప్రారంభోత్సవంలో జగన్ పాల్గొనడం వెనుక స్పష్టమైన రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. తాను హిందూ వ్యతిరేకిని కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తానని చాటిచెప్పడం జగన్ ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే, కూటమి నేతలు దీనిని కూడా వదలడం లేదు. ఓట్ల కోసమే ఈ భక్తి నాటకాలు అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.జగన్ ఈ రాజకీయ గండం నుంచి బయటపడాలంటే కేవలం ఆలయాల సందర్శన సరిపోదు. క్రిస్టియన్ నేపథ్యం ఉన్నప్పటికీ, హిందూ ఆచారాలను పాటిస్తున్నారనే నమ్మకాన్ని సామాన్య భక్తులలో కలిగించాలి. కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి, రాష్ట్రంలో కూటమితో కలిసి హిందూత్వ అజెండాను బలంగా పుష్ చేస్తోంది.

## టిడిపి కార్యకర్త జింకల వెంకట కోటేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన టిడిపి నాయకులు



**కారంపూడి ఫిబ్రవరి 27 (లక్ష్యం న్యూస్)**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని టిడిపి కార్యకర్త జింకల వెంకట కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించారు ఈ వార్త తెలుసుకున్న కారంపూడి టిడిపి నాయకులు వారు కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు వారి కుటుంబానికి టిడిపి నాయకులు 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు నాయకులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, చప్పిడి రాము మాజీ కోఆప్షన్ సభ్యులు మస్తాన్ జానీ మాజీ కారంపూడి టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆర్యవైశ్య టిడిపి నాయకులు ఎస్ పి ఆర్ కృష్ణ, బంకురి పవన్ ,షేక్ మీరావాలి, దాదా, బాజీ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తన కార్యక్రమం










**శ్రీకాకుళం ఫిబ్రవరి 27 లక్ష్యం న్యూస్**

శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణు ఆలయంలో గోకుల క్షేత్రం టెంపుల్ వారి ఆధ్వర్యంలో, శ్రీనివాస గౌరవ్ ప్రభు ఆధ్వర్యం లో ఆంధ్ర మహావిష్ణువు ఆలయం, శ్రీకాకుళంలో భక్తి పరవశంతో నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది.టెంపుల్‌కు చెందిన భక్తి బృందాలు హరినామ సంకీర్తనతో వీధులలో విహరిస్తూ భక్తి భావాన్ని పరచగా, గ్రామ ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు "హరే కృష్ణ" నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ నగర సంకీర్తన ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం శాంతి, సౌహార్దం మరియు భక్తి భావాలను ప్రజల్లో విస్తరింపజేసింది. ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేక ప్రార్థనలు సమర్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO